# బిసి లెక్కలన్నీ తప్పుల తడకలే



2వ పేజీలో...

**-బిసిలను అణచాలని చూస్తే ఊరుకోం**
**-మేధోమధన సదస్సులో తీన్మార్ మల్లన్న ఘాటు వ్యాఖ్యలు**

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12:** ఎవరైనా బీసీ జాతుల గొంతు మీద కాలు పెడతామని అంటే ఊరుకోం బిడ్డా.. మీ అంతు చూస్తామని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఘాటు వ్యాఖ్యలు చేశారు. బంజారాహిల్స్ కళింగభవన్‌లో తెలంగాణ ప్రభుత్వ కులగణన సర్వే రిజర్వేషన్ల పూర్వాపరాలు, సమస్యలు, ఆందోళనకర అంశాలు, పరిష్కార మార్గాలు అంశంపై బుధవారం మేధోమధన సదస్సు నిర్వహించారు. - పీపుల్స్ కమిటీ ఆన్ క్యాస్ట్ సెన్సెస్ అల్ ఇండియా బ్యాక్ వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్, తెలంగాణ బ్యాక్ వర్డ్ క్లాస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకు తీన్మార్ మల్లన్న హాజరై ప్రసంగించారు.

# ఫ్రాన్స్‌లో యుద్ధవీరులకు మోడీ నివాళి

**మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయానికి ప్రారంభం**

**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12 :** ఫ్రాన్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ మూడు రోజుల అధికారిక పర్యటన కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారంనాడు పలు కార్యక్రమాల్లో మోదీ పాల్గొన్నారు. దక్షిణ మార్సెయిల్‌లోని మజార్గ్యూస్ యుద్ధ శ్మశానవాటికను సందర్శించి మొదటి, రెండవ ప్రపంచ యుద్ధంలో అమరులైన భారత జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు.



2వ పేజీలో...

# సోమరులను తయారు చేస్తున్న ఉచిత పథకాలు



**-కష్టపడకుండానే డబ్బులు వస్తే.. పనిచేస్తారా**
**-రాజకీయ పార్టీల ఉచిత హామీలపై సుప్రీం వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12 :** ఉచిత పథకాలతో ప్రజల్లో కష్టపడే తత్వం పోతోందని, వారు పనులకు దూరంగా ఉంటున్నారని, రాజకీయ పార్టీల ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు ఉచితాలను ప్రకటించే పద్ధతి మంచి కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. 2వ పేజీలో...

# రిజర్వేషన్లపై ప్రభుత్వం మల్లగుల్లాలు

**-స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యం**
**-న్యాయపరమైన చిక్కులు రాకుండా చర్యలు**
**-అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష**
**-మిగిలిన వారి కోసం మరోమారు కులగణన**



# శివరాత్రికి శైవాలయాల్లో ఏర్పాట్లు

2వ పేజీలో...



**ఆలయ పరిసరాల్లో మద్యం అమ్మకాలపై దృష్టి**
**అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం**

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12:** మహాశివరాత్రి పర్వదినం నేపథ్యంలో అన్ని శైవక్షేత్రాల్లో పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. శైవాలయాల్లో ఏర్పాట్లు చేయాలన్నారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఆలయాల దగ్గర ఎక్కడా మద్యం అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు చేపట్టాలి.

# విజయవాడ సితార గ్రౌండ్స్ ఎగ్జిబిషన్‌లో అగ్నిప్రమాదం



**దగ్ధమైన పలు వ్యాపార స్టాళ్లు**

**విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12:** విజయవాడ నగరంలోని సితార గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన జలకన్య ఎగ్జిబిషన్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఎగ్జిబిషన్ పూర్తిగా దగ్ధమైంది. ఈ ఎగ్జిబిషన్‌లో వంట సామాగ్రిలో గ్యాస్ బండలు ఉండడంతో.. 2వ పేజీలో...

# రోజు రోజుకూ సాంకేతికరంగం అభివృద్ధి

**అమరావతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12:** రోజురోజుకూ సాంకేతికరంగం అభివృద్ధి చెందుతుందని, దానికనుగుణంగా ఆలోచనాలు చేసినప్పుడే ప్రగతి పథంలో నడవగలుగుతామని ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు అన్నారు. ప్రస్తుతం ప్రపంచాన్ని ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) శాసిస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో డేటానే సంపద అవుతుందని ఆయన పేర్కొన్నారు. హెల్త్‌లో డేటా కింగ్‌గా కిమ్స్ చైర్మన్ బి. భాస్కర్ రావు తయారవుతారని ఆయన స్పష్టం చేశారు.

**-టెక్నాలజీని వినియోగించుకొని ప్రగతిని సాధించాలి**
**-ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు**



2వ పేజీలో...



## ప్రారంభమైన మినీ మేడారం

**- తరలివస్తున్న వేలాదిమంది భక్తులు**
**- తగిన ఏర్పాటు చేసిన అధికారులు**

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12:** ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా మేడారం సమ్మక్క–సారలమ్మల జాతర పేరు కాంచింది. ఈ క్రమంలోనే నేటి నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం అయ్యింది. బుధవారం నుంచి 15వ తేదీ వరకు జాతర జరగనుంది. సాధారణంగా ప్రతి రెండేళ్లకు ఒకసారి మేడారం మహా జాతర జరుగుతుంది. మధ్యలో వచ్చే ఏడాది మాత్రం మినీ జాతరను నిర్వహిస్తారు. బుధవారం మండమెలిగే పండుగతో మినీ జాతరను ప్రారంభించారు. ఇక గురువారం నాడు మండమెలిగే పూజలు.. శుక్రవారం నాడు భక్తుల మొక్కుల చెల్లింపు.. శనివారం నాడు చిన్నజాతర నిర్వహిస్తారు. జాతరకు తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. మినీ జాతరకు 20 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# అసమానతల నిర్మూలనకే ఎస్సీ వర్గీకరణ



**-ఇది ఎవరికో లాభం చేకూర్చే విషయం కాదు**
**-ప్రతి గడపకు ఎస్సీవర్గీకరణ లక్ష్యం తీసుకెళ్లాలి**
**-ఎస్సీ ఎమ్మెల్సీలకు మంత్రి దామోదర సూచన**

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12:** అణిచివేతకు గురైన కులాల్లోని అసమానతలను రూపుమాపేందుకే ఎస్సీ వర్గీకరణ అని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. వర్గీకరణ అనేది ఏ కులానికో, వర్గానికో వ్యతిరేకం కాదన్నారు. ఇదే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి గడపకూ వర్గీకరణ ఫలాలను తీసుకెళ్లే బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, లక్ష్మీకాంతరావు, అడ్లూరి లక్ష్మణ్, మందుల సామెల్, వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు తదితరులు ఇవాళ హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి దామోదర రాజనర్సింహతో భేటీ అయ్యారు.

2వ పేజీలో...

# శాస్త్రీయంగానే తెలంగాణ కులగణన

**-సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం**
**-16నుంచి 28 వరకు ఎన్యూమరేటర్లకు సమాచారాం ఇవ్వాలి**
**-42శాతం బిసి రిజర్వేషన్ కోసం కేబినేట్ తీర్మానం**
**-చట్టబద్ధత కోసం కులగణన బిల్లు కేంద్రానికి పంపుతాం**
**-మీడియాకు వివరించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12:** తెలంగాణలో కులగణన సర్వే శాస్త్రీయంగా జరిగిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. వివిధ కారణాల వల్ల కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరో అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈనెల 16 నుంచి 28 వరకు సర్వే సిబ్బందికి వివరాలు అందజేయాలని సూచించారు. రాష్ట్ర జనాభా లెక్కల్లోకి వచ్చే విధంగా అందరూ చూసుకోవాలని కోరారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... 'బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై మార్చి మొదటి వారంలో కేబినెట్ తీర్మానం చేయనుంది. శాసనసభలో బిల్లు ఆమోదం చేసి చట్టబద్ధం చేయాలని నిర్ణయించాం. కులగణన బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపుతాం. కేంద్రంపై ఒత్తిడి తెచ్చి పార్లమెంట్‌లో ఆమోదానికి కృషి చేస్తాం. ఓబీసీల రిజర్వేషన్ల కోసం వివిధ పార్టీల నాయకులను కలుస్తాం. దశాబ్దాల ఓబీసీల కలలను నిజం చేసేందుకు కృషి చేస్తాం. రిజర్వేషన్లపై రాజకీయపరంగా కుట్రలు చేస్తే తిప్పి కొడతాం. రాజకీయ లబ్ది పక్కన పెట్టి మద్దతు పలకాలని కోరుతున్నాం' అని భట్టి విక్రమార్క అన్నారు.

3వ పేజీలో...

ప్రధాని వెంట ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ కూడా హాజరయ్యారు. మార్సెయిల్‌లో భారత కాన్సులేట్ కార్యాలయాన్ని కూడా మోదీ, మాక్రాన్ సంయుక్తంగా ప్రారంభించారు. కాంటినెంటల్ ఫ్రాన్స్‌లో తొలి భారత రాయబార కార్యాలయం ప్రారంభించడం ద్వారా ఇరుదేశాల మధ్య మరింత లోతైన సంబంధాలు ఏర్పడటంతో పాటు ఇరుదేశాల ప్రజల మధ్య సంబంధాలు, మల్టీ డైమన్షనల్ రిలేషన్‌షిప్‌కు బలం చేకూరిందని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. దీనికి ముందు పారిస్‌లో జరిగిన

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్‌లో మాక్రాన్‌తో కలిసి సదస్సుకు మోద అధ్యక్షత వహించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం ప్రధాని అమెరికా పర్యటనకు బయలుదేరుతున్నారు. రెండో దఫా అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ పగ్గాలు చేపట్టిన తర్వాత ఆదేశంలో మోదీ పర్యటించనుండటం ఇదే ప్రథమం.

## బిసి లెక్కలన్నీ తప్పుల తడకలే

**మొదటిపేజీ తరువాయి...**

మనం ఇప్పటి వరకు కులగణనలోని లోపాలను సమాజం ముందు పెట్టినం.. ప్రభుత్వం చేసిన బీసీ లెక్కలు తప్పు అనడానికి అనేక విధాలుగా ప్రజల ముందు ఉంచామన్నారు. ప్రభుత్వం బీసీ లెక్కల తప్పిదాలను ఎప్పుడు సరిచేస్తదో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీల ఆర్థిక పరమైన లెక్కలు కూడా బయటికి రావాలని.. 2 లక్షల 91 వేల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు సగం రావాల్సిందేనన్నారు. ఉమ్మడి ఏపీ నుంచి కూడా బీసీలపై జరిగిన ఆర్థిక దోపిడి అంశాన్ని చర్చకు తీసుకోవాలని.. బీసీలకు జరిగిన అన్యాయన్ని అన్ని రంగాల్లో లెక్కలు తీస్కాని ప్రజలకు వివరించాలని కోరారు. బీసీలకు సీట్లు పార్టీలు వేసే బిచ్చమ్ అని.. అదే రిజర్వేషన్స్ మాత్రం రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలనే గెలిపించాలి.. ఆ దిశగా మనం ప్రణాళిక రచించాలి.. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైండ్ బ్లాక్ అయ్యే రిజల్ట్స్ ఉండాలని బీసీలకు మల్లన్న పిలుపునిచ్చారు. బీసీల కోసం గొంతెత్తి నాకు పార్టీ నోటీసులు ఇస్తే.. ఈ సభ నాకు మద్దతుగా నిలిచిందని ధన్యవాదాలు తెలిపారు. బీసీ రిజర్వేషన్స్ సాధించడమే మా అందరి అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఇప్పుడున్నది గత తెలంగాణ కాదు.. ఎడ్డి తెలంగాణ కాదు.. చైతన్యం ఉన్న తెలంగాణ.. బీసీలు చైత్యంతో ఉన్నారని అన్నారు. జిల్లా, గ్రామీణ ప్రాంతంలో బీసీలు చర్చ పెట్టాలని.. తీన్మార్ మల్లన్న టీంలో ఆధ్వర్యంలో కొన్ని గ్రామాల్లో జనాభా లెక్కలు తీస్తామని.. ఆ లెక్కలను గ్రామ పంచాయతీ దగ్గర అతికిస్తామని పేర్కొన్నారు.

## సోమరులను తయారు చేస్తున్న ఉచిత పథకాలు

**మొదటిపేజీ తరువాయి...**

ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. 'ఉచిత పథకాలు మంచివి కావు. దురదృష్ట వశాత్తూ.. వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా..?ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైనది కాదు' అని జస్టిస్ బీఆర్.గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్రప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని.. నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈసందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ.. ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.

## అసమానతల నిర్మూలనకే ఎస్సీ వర్గీకరణ

**మొదటిపేజీ తరువాయి...**



ఈ సందర్భంగా పలు అంశాలపై మంత్రి వారికి దిశానిర్దేశర చేశారు. ఇతరులు సృష్టించే అపోహలను, అనుమానాలను నమ్మి ప్రజలు ఆందోళనకు గురికాకుండా చూసే బాధ్యత ఎమ్మెల్యేలది, మాదిగ సామాజిక వర్గ నాయకులదేనన్నారు. వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ మొదట్నుంచీ మద్దతుగా నిలిచిందని మంత్రి గుర్తు చేశారు. 2006 నుంచి పెండింగ్‌లో ఉన్న కేసులో, 2024 ఆగస్ట్ ఒకటిన తీర్పు వచ్చిందని, తీర్పు వచ్చిన గంట లోపలే వర్గీకరణకు అనుకూలంగా సీఎం రేవంత్ ప్రకటన చేశారని గుర్తు చేశారు. ఆ వెంటనే కేబినెట్ సబ్ కమిటీ, ఆ తర్వాత వన్ మ్యాన్ జ్యుడీషియల్ కమిషన్‌ను నియమించారన్నారు. సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా, జనాభా, విద్య, ఉద్యోగ, ఉపాధి, ఆర్థిక, సామాజిక స్థితిగతులను కమిషన్ అధ్యయనం చేసిందని తెలిపారు. అన్నిరకాల విశ్లేషణ, అధ్యయనం తర్వాత శాస్త్రీయంగా రూపొందించిన రిపోర్ట్‌ను అందించిందన్నారు. ఇది కాంగ్రెస్ కమిట్‌మెంట్ అని, సీఎం రేవంత్‌రెడ్డికి మాదిగల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ప్రజలకు చెప్పాలన్నారు. ప్రతి కులానికి న్యాయం చేసేలా వర్గీకరణ ఉందని మంత్రి తెలిపారు. అత్యంత వెనుకబడిన 15 కులాలను గ్రూప్ వన్‌లో, 18 కులాలను గ్రూప్2లో, కొంత మెరుగ్గా ఉన్న కులాలను గ్రూప్3లో చేర్చాలని కమిషన్ సూచించిందన్నారు. మాదిగ, మాదిగ సామాజిక వర్గాల దశాబ్దాల ఆకాంక్ష నెరవేరుతున్న ఈ తరుణాన్ని పండుగలా జరుపుకోవాలని సూచించారు.

## శివరాత్రికి శైవాలయాల్లో ఏర్పాట్లు

**మొదటిపేజీ తరువాయి...**



ఉపవాసం ఉండే భక్తులకు ఉచితంగా పండ్లు, అల్పాహారం పంపిణీ చేయాలని తెలిపారు. మహాశివరాత్రి ఏర్పాట్లపై మంత్రి దేవాదాయశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండే వేములవాడ, కాళేశ్వరం, కీసర రామలింగేశ్వరస్వామి, ఏడుపాయల వనదుర్గాభవానీ అమ్మవారు, రామప్ప, మేళ్లచెరువు, పానగల్లు, పాలకుర్తి, వేయి స్తంభాల గుడి, కాశీబుగ్గ, భద్రకాళి తదితర ఆలయాల్లో అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. ' అందుకోసం ప్రత్యేకంగా గస్తీ ఏర్పాటు చేయాలి. అన్ని ఆలయాలను సమన్వయం చేసేందుకు హైదరాబాద్‌లో ఎండోమెంట్ కమిషనరేట్‌లో కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలి. గోదావరి, ఇతర నదీ పరీవాహక ప్రాంతాల్లో ఉన్న ఆలయాల్లో నదీ హారతి కార్యక్రమం చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో అన్ని ఆలయాల్లో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిపేందుకు జిల్లా కలెక్టర్లు, స్థానిక అధికారులతో సమన్వయం అవసరం' అని మంత్రి సూచించారు.

## విజయవాడ సితార గ్రౌండ్స్ ఎగ్జిబిషన్‌లో అగ్నిప్రమాదం

**మొదటిపేజీ తరువాయి...**



అవి సైతం పేలాయి. ఈ ప్రమాదంతో ఈ ఎగ్జిబిషన్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బందితోపాటు పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అనంతరం మంటలను అదుపులోకి తీసుకు వచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. అగ్నిప్రమాదం ఘటనపై విజయవాడ వెస్ట్ డివిజన్ ఏసీపీ ఎన్‌వీఎస్కే దుర్గారావుకు ఫోన్ చేసి హో మంత్రి అనిత ఆరా తీశారు. ఈ ప్రమాదంలో ప్రాణ, ఆస్తి నష్టం ఏమైనా జరిగిందా? అంటూ వివరాలు అడిగి ఆమె తెలుసుకున్నారు. గ్యాస్ సిలిండర్ పేలుడు కారణంగానే మంటలు వ్యాపించాయని.. అయితే వాటిని అదుపులోకి తీసుకు వచ్చామని హోం మంత్రి అనితకు ఆయన వివరించారు.



**హైదరాబాద్, శాసనసభ ప్రతినిధి, ఫిబ్రవరి12:** తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్పష్టత కానరావడం లేదు. ఓ వైపు సమీక్షలు చేస్తుంటే..మరోవైపు మళ్లీ కులగణకు అవకాశం ఇవ్వండతో అనుమానాలు తలెత్తుతున్నాయి. దీంతో ఆసల్యం తప్పదన్న భావన కూడా ఉంది. ఈనెల 15వ తేదీలోపు స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వెలువడుతుందని భావించారు. కానీ, స్థానిక ఎన్నికలు మరింత ఆలస్యమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. మరోసారి కులగణన సర్వే చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సర్వేలో పాల్గొనని వారికి ఈనెల 16 నుంచి 28 వరకు అవకాశం కల్పించింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని స్పష్టం చేసింది. దీంతో రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందాకే ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. తెలంగాణ ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు. 96.9శాతం అంటే3.50 కోట్ల మంది సర్వేలో పాల్గొని వివరాలు అందించారు. 3.1శాతం అంటే 16లక్షల మంది వివిధ కారణాల వల్ల వివరాలు అందించలేదు. అయితే ఈ లెక్కల ఆధారంగానే పంచాయతీ ఎన్నికలకు వేగంగా అడుగులు పడుతున్నాయి. సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను వెంట వెంటనే నిర్వహించనుందని సమాచారం. ఎన్నికలకు సన్నద్ధతపై ఇటు ప్రభుత్వం, అటు ఎన్నికల కమిషన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ఓటర్ల జాబితాను సైతం ఈసీ ఇటీవలే ప్రకటించింది. ముందుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఆ తర్వాత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్స్ పెట్టే అవకాశం ఉంది. తాజాగా సమావేశపర్చి రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాల్సి ఉంటుంది. ఈ తరుణంలో అది సాధ్యం కాదని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ.. ఒక అడుగు ముందుకు వేసింది. తమ పార్టీ 42శాతం సీట్లను బీసీలకు కేటాయిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ ఇటీవలే రైతు భరోసా మొత్తాన్ని కర్షకుల ఖాతాల్లో జమ చేసింది. బీసీ కులగణన చేపట్టి 56 శాతం వెనుకబడిన వర్గాల వారున్నారని తేల్చింది. వారికి రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్లు కల్పించేందుకు అడ్డంకులున్న దృష్ట్యా పార్టీగా ప్రకటిస్తామని వివరించింది. ముందుగా పార్టీ గుర్తుతో సంబంధం లేకుండా జరిగే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలని భావిస్తోంది. ఏక గ్రీవాలు అధికంగా చేయడం ద్వారా మెజార్టీ పంచాయతీలను హస్తగతం చేసుకోవాలని భావించింది. ఈసీ నోటా అంశాన్ని తెరమీదకు తేవడంతో కొంత ఇబ్బంది పడ్డ కాంగ్రెస్.. ఇవాళ నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్ లో ఒకే అభ్యర్థి బరిలో ఉంటే నోటాతో పోటీ పెట్టే అంశాన్ని వ్యతిరేకించింది. గెలిచిన సర్పంచులు.. అభివృద్ధి కోసం తమ పార్టీలో చేరుతారని భావిస్తోంది. వారిని చేర్చుకొని వాళ్ల అండతో ఎంపీటీసీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమయ్యే అవకాశ ఉంది. ఇలా చేయడం ద్వారా మెజార్టీ మండలాల్లో పాగా వేయొచ్చన్నది కాంగ్రెస్ వ్యూహంగా కనిపిస్తోంది. సుప్రీంకోర్టు తీర్పులు అడ్డొస్తున్న నేపథ్యంలో న్యాయపరమైన చిక్కులు రాకుండా షెడ్యూల్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం బీసీలకు కొంచం తక్కువ 23 శాతం సీట్లను కేటాయించనుంది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీలకు 28శాతం స్థానాలను కేటాయించే అవకాశం ఉందని సమాచారం. దీనిపై న్యాయ సమీక్ష జరిగిన తర్వాత ఎలాంటి ఆటంకాలు రావని నిర్ధారించుకున్న మీదటే షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

## సేవాలాల్ జయంతి ఉత్సవాలకు సిఎంకు ఆహ్వానం



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12:** ఈ నెల 15 న మహావీర్ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించనున్నారు. ఏటా ప్రభుత్వం అధికారికంగా దీనిని నిర్వహిస్తోంది. ఉత్సవాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి సీతక్క, గిరిజన సంఘాల ముఖ్య నాయకులు కలిశారు. ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా ఆహ్వానం అందించారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.

## రోజురోజుకూ సాంకేతికరంగం అభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి...**



బుధవారం గుంటూరులో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 2000 ఏడాదిలో కిమ్స్ తొలి ఆసుపత్రిని తాను ప్రారంభించానని ఆయన గుర్తు చేసుకున్నారు. 25 ఏళ్లలో 5 వేల బెడ్స్‌తో ఐదు రాష్ట్రాలకు కిమ్స్ విస్తరించిందని చెప్పారు. క్రమశిక్షణతోనే ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. సంస్థ బాగుండాలంటే.. అందులో పని చేసే వాళు భాగస్వాములు కావాలని ఆయన అభిప్రాయపడ్డారు. 1995లో తాను ఐటీ గురించి చెప్పానన్నారు. ఇప్పుడు ఏఐ గురించి చెబుతున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతీయులు అద్భుతాలు సృష్టించనున్నారని చంద్రబాబు తెలిపారు. జెనిటికల్ పరీక్షలు ద్వారా ఎటువంటి రోగాలు రాబోతున్నాయో కూడా భవిష్యత్తులో తెలియనుందన్నారు. అయితే హెల్త్ కాస్ట్ తగ్గాలని ఆయన పేర్కొన్నారు. ఆయుష్మాన్ భవలో భాగస్వాములమవుతామన్నారు. నేచురల్ ఫుడ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్‌వన్ చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ ఎనర్జీలో 1/3 ఏపీలో చేయబోతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వెహికిల్స్ వాడే రోజు రావాలని ఆయన ఆకాంక్షించారు. ఇక వాట్సాప్‌లోనే అన్ని సర్టిఫికేట్స్ పొందవచ్చునని చెప్పారు. వివిధ రంగంలో స్కిల్ డెవలప్‌మెంట్ చేయడానికి ముందుకొచ్చే వారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. సమర్థవంతమైన నాయకుడు, సుస్థిరపాలన ఉంటే అభివృద్ధి ఉంటుందన్నారు. 2019లో తెలుగు దేశం పార్టీ గెలిచి ఉంటే ఇంత విధ్వంసం జరిగి ఉండేదా? అని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రాధాన్యత తెలియని వ్యక్తులు పాలన చేస్తే.. ఎలా ఉంటుందో ఎయిమ్స్‌కి నీళ్లు ఇవ్వలేక పోవడమే అందుకు నిదర్శమని ఆయన పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో 300 పడకలతో స్పెషాలిటీ హాస్పటల్ ఏర్పాటు చేసే దిశగా తాము ఆలోచన చేస్తున్నామని చెప్పారు. పేదలకు అందుబాటులో మెరుగైన పాలన ఇచ్చేలా తాము ముందుకెళ్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. 15 శాతం ఆర్థిక వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన వివరించారు. రాబోయే బడ్జెట్‌ను అందుకు అనుగుణంగా రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

అని చెబుతున్నాయి. తెలంగాణలో బిసి కులగణన సరిగా జరగలేదని బిజెపి, బిఆర్ఎస్ వాదిస్తున్నాయి. పక్కా ప్రణాళికతో చేపట్టామని కాంగ్రెస్ చెబుతోంది. ఎవరు కరెక్ట్..ఎవరు రాంగ్ అన్నది ఆయా వర్గాల ప్రజలు విశ్లేషించుకుంటున్నారు. నిజానికి ఏ పార్టీ కూడా ఈ కులాలకు పెద్దపీట వేయడంలేదు. కాంగ్రెస్ అధ్యక్షుడుగా దళితుడైన మల్లికార్జున ఖర్గే ఎన్నికైనా అది పేరుకు మాత్రమే. పెత్తనం, వ్యవహారమంతా రాహుల్, సోనియా, ప్రియాంకల గుప్పిట్లో ఉంది. అదో కుటుంబ పార్టీగా మారింది. బిఆర్ఎస్‌లో అయితే పక్కా కుటుంబ పార్టీయే. టిడిపి కూడా మరీ కుటుంబ పార్టీ అనక తప్పదు. వీరంతా ఇప్పుడు కులాల ఉద్దరణకు వీరతాళ్లు వేసుకున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు ప్రేమలేదని, వారిని మోసం చేశారని తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్‌లు అంటున్నాయి. అందుకే ఇప్పుడు బిజెపి కూడా బిసి అధ్యక్షుడిని చేస్తుందన్న ప్రచారం ఉంది. కాంగ్రెస్ ఇప్పటికే బిసిని అధ్యక్షుడిగా చేసేసింది.బిఆర్ఎస్‌లో ఆ ఛాన్స్ లేదు. అక్కడ వెలమదొరలు తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. టిడిపిలో చంద్రబాబు కుటుంబం తప్ప మరొకరికి ఛాన్స్ లేదు. ఇలా పార్టీల్లోనే న్యాయంచేయలేని వారు ఎస్సీ, బిసిలకు న్యాయం చేస్తామంటే నమ్మడం ఎలా అన్నదే సమస్య. దేశంలో రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కార్మిక సమాఖ్యలు అన్నీ అగ్రవర్ణాల నాయకత్వంలోనే నడుస్తున్నాయి. కమ్యూనిస్టుల్లో కూడా అగ్రకులాలదే పెత్తనం అని వేరుగా చెప్పనక్కరలేదు. తమ గుప్పిట్లో అధికారం ఉండాలి...కానీ తము మాత్రం కింది కులాల వారికి అండగా ఉన్నామని చెప్పుకోవాలన్న తలబిరుసుతనంతో ఆయా పార్టీల నేతలు ఉన్నారు. అందుకే పార్టీ నాయకత్వ మైనా, అధికార పెద్దరికమైనా చేజారిపోకుండా జాగ్రత్త పడుతూనే ఉంటారు. ఇప్పటికీ తక్కువ కులాల్లో జాతి వివక్ష కొనసాగుతోంది. దీనిని తొలగించి వారిని సమాజాంలో అందరితో సమానంగా చేయడానికి ప్రయత్నాలు సాగడం లేదు. అంతెందుకు కులవ్యవస్థ నిర్మూలనకు ఎవ్వరూ పోరాడడం లేదు. కులాల పేరు చెప్పి రాజకీయ పబ్బం గడుపుకునేందుకు అలవాటు పడ్డ వీరు కులుఆలను సజీవంగా కొనసాగించేలా చేస్తున్నారు. బడుగువర్గాల, శ్రమజీవుల ప్రతినిధులమని చెప్పుకొనే పార్టీల్లో కూడా ఈ జాడ్యం కొనసాగడం దారుణం. మరోవైపు అగ్రకుల అధిపత్యానికి విరుద్ధంగా..పాలనలో తమ వాటా, భాగస్వామ్యం కోసం దేశం లోని బిసిలు, దళితులు గట్టిగా పోరాడలేక పోతున్నాయి. కాన్షీరామ్ బిఎస్‌పి స్థాపించి సంచలనం సృష్టించినా, అధికార యావలో ఆ పార్టీ కొట్టుకుపోయింది. అంతెందుకు తెలంగాణలో దళిత ఉద్దరణ అంటూ బయలుదేరి బిఎస్‌పిలో చేరిన ఐపిఎస్ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కూడా అధికార యావలో బిఆర్ఎస్‌లో చేరారు. బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా గళం విప్పిన ఆయన చివరకు అదేపార్టీ చంకనెక్కారు. అంటే ఏదో ఒక డబ్బున్న పార్టీలో చేరితే తప్ప మనుగడ లేదని ఆయన గుర్తించివుంటారు. నిజానికి బిసిలు సమగ్ర కులగణన కోరుతున్నారు. మాదిగలు ఎస్‌సి రిజర్వేషన్లలో తమ వాటా తేల్చమంటున్నారు. తాజాగా ఎబిసిడి వర్గీకరణ జరగాలని మందకృష్ణమాదిగ కోరుతున్నారు. వీరి డిమాండ్లు క్రమంగా రాజకీయ ప్రాధాన్యతను పొందాయి. గత పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలు వీటి ప్రస్తావన తేక తప్పలేదు. తాజాగా ఇప్పుడు పంచాయితీ ఎన్నికలు రావడంతో అన్నిరాజకీయ పార్టీలు బిసిలకు తామే ప్రతినిధులం అన్నట్లుగా బయలుదేరాయి. తొమ్మిదన్నరేళ్లు అన్ని వర్గాలను అణగదొక్కి, తెలంగాణ పేరు చెప్పి దోచకున్న బిఆర్ఎస్ నేతలుకూడా బిసిలపట్ల ఎక్కడ లేని ప్రేమను ఒలకబోస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో గెలిపిస్తే దేశంలో బిసిల కులగణన చేపడతామని రాహుల్ గాంధీ చెబుతూ వచ్చారు. ఎస్‌సి రిజర్వేషన్లలో మాదిగలకు న్యాయం చేస్తామని భరోసా ఇస్తూ ప్రధాని మోడీ ఎన్నికల ప్రచార వేదికపై మందకృష్ణ మాదిగ కన్నీళ్లు తుడిచారు. నిజం ఏమిటంటే ఈ రెండు సమస్యలు రాజకీయ క్షేత్రంలో పావులుగా వాడుకోవడానికి అన్ని పార్టీలకు ఉపయోగపడుతున్నాయి. ఏ ప్రధాన రాజకీయ పార్టీకి వీరి డిమాండ్ల పట్ల చిత్తశుద్ధి లేదనడంలో సందేహం లేదు. తమ రాజకీయ నిచ్చెనను ఎక్కడానికి వీరు మెట్లుగా ఉపయోగపడతారు కాబట్టి వారి గురించి మాట్లాడుతున్నారు. వారి సమస్యలను అధ్యయనం చేసి, వారి ఆకాంక్షలను నెరవేర్చి ఆయా వర్గాల అభ్యున్నతికి పాటుపడాలన్న ఆసక్తి ఏ రాజకీయపార్టీకి లేదనే చెప్పాలి. పైగా వారిని ఎదగకుండా చేసి, ఉన్నచోటనే ఉంచి అవసరానుగుణంగా వాడుకోవాలన్న రాజకీయ దురుద్దేశం కూడా ఆయా పార్టీ నేతలకుంది. దేశంలోని బిసిలు, మాదిగలు కోరుకుంటున్న విధంగా విధాన కల్పన చేయాలనీ ఏ ప్రభుత్వానికి లేదు. కింది కులాలు ఎదిగి తమ పీఠాలు కదిలించకుండా సకల జాగ్రత్తలు ఆ నాయకులు తీసుకుంటారు. నిజానికి దేశం అభివృద్దిలో పయనించాలంటే పేద, ధనిక వర్గాలను గుర్తించి వారికి పథకాలు అందచేయాలి. దళిత,బిసి వర్గాలను గుర్తించి వారి ఆర్థిక స్థోమత ఆధారంగా పతకాలు రచించాలి. విద్య,ఉద్యోగ రంగాల్లో వారికి ప్రాధాన్యం ఇవ్వాలి. రాజకీయంగా వారిని భాగస్వాముల ను చేయాలి. కులనిర్మూలన చేసి భారతజాతిని ఏకంచేయాలి. అలాచేసే ధైర్మం ఉందా అన్నది చెప్పాలి. కులాల కుంపట్లు రాజేసి రాజకీయ లబ్ది పొందే రాజకీయ స్వార్థ పరుల పట్ల ఆయా కులాల వారు జాగ్రత్తగా ఉండడం ఎప్పటికీ అసరం.

మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. మినీ జాతరకు 20 లక్షలకు పైగా భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు జాతర నేపథ్యంలో వనదేవతలు సమ్మక్క-సారలమ్మల దర్శనం కోసం భక్తులు ఇప్పటికే భారీగా తరలివచ్చారు. దీంతో మేడారం పరిసర ప్రాంతాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. మినీ జాతర కోసం ప్రభుత్వం రూ.5.30 కోట్లు కేటాయించింది. నాలుగు రోజుల పాటు జరగనున్న జాతరలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసులతో పాటు పలు శాఖల అధికారులు, వెయ్యి మందికి పైగా సిబ్బంది విధుల్లో పాల్గొంటున్నారు.

సర్వేలో పాల్గొని వారి కోసం మరోసారి కుటుంబ సర్వేకు ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు మరో అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. టోల్ ఫ్రీ ద్వారా కూడా సమాచారాన్ని ఇస్తే ఎన్యుమరేటర్లు వచ్చి వివరాలు నమోదు చేసుకుంటారని భట్టి విక్రమార్క తెలిపారు. మండల కేంద్రాల్లో రాష్ట్ర జనాభా లెక్కల్లోకి రావాలని అందర్ని కోరుతున్నామన్నారు. అంతేకాకుండా.. 'లెక్కలోకి వచ్చి జన జీవన స్రవంతిలో కలవాలని కేసీఆర్ లాంటి వాళ్ళను కోరుతున్నాను. ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు వివరాల నమోదు పూర్తి చేసి? లెక్కలన్నీ క్యాబినెట్ లో పెట్టి బీసీలకీ 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. మార్చి మొదటి వారంలో క్యాబినెట్ లో పెట్టి తర్వాత అసెంబ్లీలో బిల్లు పెట్టి పాస్ చేస్తాం. .ఈ బిల్లును కేంద్రానికి పంపి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తాం.



పార్లమెంటు లో కూడా ఈ బిల్ పెట్టి ఆమోదించేలా రాహుల్ గాంధీని, ప్రధానిని, అన్ని రాజకీయ పార్టీల నాయకులను కలిసి వారి మద్దతు కూడా గడతాం. దశాబ్దాల బిసిల కల నెరవేర్చుతాం. కలసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను తీసుకుని ఢిల్లీ వెళతాం. స్థానిక సంస్థల్లో 42 శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేస్తాం. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం మేం చేసే కార్యక్రమానికి మద్దతు పలకాలని కోరుతున్నాం. ప్రగతిశీల భావజాలలు ఉన్న అందరు కలిసి రావాలి.' అని భట్టి విక్రమార్క అన్నారు.

## రాజన్నను దర్శించుకున్న అమెరికా భక్తులు



వేములవాడ, యదార్థవాధి, ఫిబ్రవరి 12: వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శించుకున్న అమెరికా భక్తులు.. బుధవారం అమెరికా నివాసి అయిన తన భార్య పిటర్, తన తల్లి దండ్రులతో కలిసి : వేములవాడ రాజరాజేశ్వర స్వామి దర్శించుకోని, కోడె మొక్కులు చెల్లించు కున్నారు. అనతరం వారు మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకువడం చాల ఆనందంగా వుందని, మన భరతతియ సంస్కృతి సంప్రదాయాలు అక్కడ కూడా ఆచరిస్తామని వేములవాడ రాజన్న మా ఇంటి ఇలవేల్పు ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రభుత్వం నిర్ణయించిన ధరను మీసేవ నిర్వాహకులు తీసుకోవాలి

### జిల్లా అధికారి ఎండి గఫర్



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 12: నూతన రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల చేరిక దరఖాస్తులకు మీసేవ నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన ధరను మాత్రమే తీసుకోవాలని జిల్లా అధికారి ఎండి గఫర్ తెలిపారు. బుధవారం మీసేవ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డులో భాగంగా ఈ తనిఖీని నిర్వహిస్తున్నానని చెప్పారు. నూతన రేషన్ కార్డులో మంజూరు లో భాగంగా ప్రజా పాలన, గ్రామ సభల ద్వార రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను, కుటుంబ సభ్యుల చేరికలను దరఖాస్తులను స్వీకరిస్తుందని, ఇంకా తమ పేర్లను నమోదు చేసుకొని వారు, ప్రస్తుతం రేషన్ కార్డు లేని వారు తమ కుటుంబీకుల పేర్లను నమోదు చేసుకోవడం లాంటివి మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తు చేసుకునే వారు ప్రజాపాలన, గ్రామసభలో దరఖాస్తు చేసుకోనివారు మాత్రమే మీ సేవా ద్వార దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. మీసేవ నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన ధరను మాత్రమే దరఖాస్తుదారుల నుండి తీసుకోవాలన్నారు. మీసేవ కేంద్రంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చూసుకోవాలని అన్నారు. ఏ విధమైన కంప్లైంట్ వచ్చిన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు సత్యనారాయణ, మల్లికార్జున్, సైదులు, వెంకన్న, సాయి, జ్యోతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 12: చిన్నకోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీం నగర్ గ్రామంలో పంతం లక్ష్మీనారాయణ తన ఇంటిలో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా బెల్ట్ షాప్ నడుపుచున్నాడని నమ్మదగిన సమాచారం పై బుధవారం సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, చిన్నకోడూర్ పోలీసులు వెళ్లి ఇంటిలో తనిఖీలు నిర్వహించగా బీర్లు, విస్కీ బాటిల్ లు, లిక్కర్ బాటిల్

## ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 12: లయన్స్ ఐ హాస్పిటల్, లయన్స్ క్లబ్ సూర్యాపేట వారి సహకారంతో సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ 45 వ వార్డు నందు గండూరి రామస్వామి వాటర్ ప్లాంట్ వద్ద బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని లయన్స్ ఐ హాస్పిటల్ చైర్మన్ దోసపాటి గోపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యానగర్ నందు కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వార్డు బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ కు అభినందనలు తెలిపారు. లయన్స్ ఐ హాస్పిటల్ నందు కోటి రూపాయల విలువ చేసే అత్యాధునిక పరికరాలతో సురక్షితమైన కంటి ఆపరేషన్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గండూరి కృపాకర్ మాట్లాడుతూ వార్డు లోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కంటి పరిక్షలు కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు అవసరమైన వారికి జమ్మిగడ్డలో గల లయన్స్ కంటి ఆసుపత్రి నందు ఉచితంగా ఆపరేషన్ లు చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 45 వ వార్డులో కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ దంపతులు ప్రజలకు అందుబాటులో వుండి నిత్యం పేదలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నూకల వెంకటరెడ్డి, జోన్ చైర్మన్ దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, మీలా వంశి, వెంపటి శభరినాథ్, బండారు రాజా, కుమ్మరికుంట్ల లింగయ్య,భావ్ సింగ్, నూక వెంకటేశం గుప్త, మిర్యాల సుధాకర్, బెజగం ఫణి, వుల్లి రామాచారి, బొమ్మగాని సైదులు, ముద్ద భిక్షపతి, జానయ్య, మాశెట్టి శ్రీనివాసులు, గంట పవన్ ఆప్టమాలజిస్ట్, బాణాల వీరేంద్ర చారి, సందీప్, కార్తిక్, కళ్యాణ్, వేణు,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహిద్దాం

### జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 12: సర్పంచ్,ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యుల ఎన్నికల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, అధికారులు, ఎంపీడీవోలు , ఎంపీఓలు, డి ఎల్ పి ఓ ల, అధికారులకు మొదటి దశ శిక్షణ తరగతులను బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ హాజరై అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని 492 గ్రామపంచాయతీల్లో 190 ఎంపీటీసీ స్థానాలు, (21 ) జెడ్పీటీసీ స్థానాలకు, ఎం.పీ.పి-21, సర్పంచ్ స్థానాలు-492, వార్డు సభ్యులు-4220 ఎన్నికలు నిర్వహించడానికి ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలన్నారు. ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా ముందుకుసాగాలని సూచించారు. నోటిఫికేషన్ జారీ చేసి మండల పరిషత్ కార్యాలయాల్లో నామినేషన్ల ప్రక్రియను చేపట్టాల్సి వస్తుందని తెలిపారు. తదుపరి అన్ని రకాల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. బ్యాలెట్ పేపర్ను అభ్యర్థుల పేర్లపై తెలుగు అక్షర మాల క్రమ పద్ధతిలో ముద్రించాల్సి ఉంటుందని, నోటిఫికేషన్ జారీ అయినప్పటి నుంచి ప్రతిరోజూ రిపోర్టు అందించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంపీడీఓలు, ఎంపీ ఓలు, డి ఎల్ పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికల్లో మిడిదొడ్డి శ్యామ్ సుందర్ గెలిపించాలి

సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 12: తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికల్లో తనను గెలిపించాలని తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ విద్యా కమిటీ చైర్మన్, శ్రీశైలం మల్లికార్జున సత్రం సంగం అధ్యక్షులు మిడిదొడ్డి శ్యామ్ సుందర్ కోరారు. బుధవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కౌన్సిల్స్ సభ్యుల సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. దశాబ్దాల చరిత్ర కలిగిన మన ఆర్యవైశ్య మహాసభకు ఎంధరో మహానుభావులు సేవలందించారని అలాంటి మహాసభకు వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తున్నందున తనను గెలిపించినట్లయితే ఆర్యవైశ్యుల జాతి ఉన్నతికి, ఐక్యతకు తోడ్పడుతానని తెలిపారు. 1999 నుండి సంఘంలొ వివిధ పదవులు పొంది ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి ఎంతో పాటుపడినట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా తనను గెలిపించినట్లయితే ఉప్పల్ బాగాయత్ లో మహాసభ కేటాయించిన ఐదు ఎకరాల స్థలంలో శాశ్వత భవన నిర్మాణము, హాస్పిటల్, వృద్ధాశ్రమం, గర్ల్స్, బాయ్స్ హాస్టల్ నిర్మాణాలు చేపడతానని చెప్పారు. మహాసభ ఎన్నికలను విధిగా రెండు సంవత్సరాలకు ఒకసారి కచ్చితంగా జరిగే విధంగా జిల్లా సంఘాలు, మండల సంఘాలు, పట్టణ సంఘాలు ఒకసారి ఎన్నికల నిర్వహించే విధంగా మార్పులు చేసి ఎన్నికల నిర్వహణకు కన్వీనర్లను నియమిస్తానని అన్నారు. మహాసభలో రాష్ట్ర అధ్యక్షుని ఎన్నికను ఒక పర్యాయం ఉత్తర తెలంగాణకు ఒక పర్యాయం, దక్షిణ తెలంగాణకు ఇంకో పర్యాయం, సెంట్రల్ తెలంగాణ గా మూడు ప్రాంతాల విభజించి ఎన్నికల నిర్వహించే విధంగా చర్యలు చేపడతామన్నారు. వెయ్యి మంది మహాసభ జీవిత సభ్యులుగా చేర్పించిన వారిని మహాసభలో శాశ్వత స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా ప్రకటిస్తామని తెలిపారు.%జ%రాష్ట్రంలో ఉన్న అన్ని ఆర్యవైశ్య కమ్యూనిటీ కి సంబంధించిన అన్ని సంఘాలను ఒకే వేదిక పైకి తీసుకు రావడానికి కృషి చేస్తానన్నారు. మహాసభ నియమాలు ప్రకారం ఏ జిల్లాల సభ్యత్వం ఎంత ఉందో అట్టి సభ్యత్వం డబ్బులపై వచ్చే వడ్డీతో ఆర్యవైశ్య మహాసభకు , సగం జిల్లా ఆర్యవైశ్య మహాసభలకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్యవైశ్య మహాసభ డైరెక్టరి తోపాటు మహాసభ మాస పత్రికను పున రుద్ధరిస్తానని తెలిపారు. రాష్ట్రంలోని ఆర్యవైశ్యులను రాజకీయంగా ఎదగడానికి మహాసభ నుండి అన్ని విధాల చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్యులకు న్యాయపరమైన సలహాల కు పర్మినెంట్ లీగల్ సెల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కళ్యాణమస్తు కార్యక్రమంలో భాగంగా బీద ఆర్యవైశ్యులకు ఉచిత వివాహము, ఆర్యవైశ్యుల పెళ్లి చూపులకు మహాసభ భవనంలో ప్రత్యేక వసతి ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి సంవత్సరం మహాసభ ఆధ్వర్యంలో హైదరాబాదులో వివాహ పరిచయ వేదికను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## ఇండ్లలో బెల్ట్ షాప్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

అందాజ మొత్తం 205.45 లీటర్ల మధ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు మాట్లాడుతూ జిల్లాలో అక్రమ వ్యాపారాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, బెల్ట్ షాపులు నడిపిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలుజరుగుతుందని తెలిపారు. గ్రామాలలో, పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన బెల్ట్ షాపులు నడిపిన, గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

చారి,గ్రామ పెద్దలు శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యులు కొలిపాక రాములు,అబ్బయ్య,ఆంజనేయులు దంపతులు,మదారి వీరభద్రం,కొయ్యల సత్యం, నూకల వెంకయ్య,నూకల మల్లయ్య,కురవి ఆలయ పాలక చైర్మన్ కోర్ను రవీందర్ రెడ్డి దంపతులు,రాజేందర్ రెడ్డి,బాల్నే సుమన్,తిపిరి శెట్టి ప్రసన్న కుమార్ దంపతులు,రవి కుమార్,ఇరుగు వెంకన్న,ప్రశాంత్,అనిల్ దంపతులు,భజన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్. యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 12: మహబూబాబాద్ జిల్లా కేంద్రం కురవి మండలం నేరడ గ్రామం నుండి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం పూర్వం నుండి ప్రతి సంవత్సరం మాఘ మాసం పౌర్ణమి రోజున గ్రామ పెద్దలు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున అందరు కలిసి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి గ్రామంలోని కళ్యాణంలో కూర్చునే వారి ఇంటి నుండి డప్పు చప్పుళ్లతో

సూర్యపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 12: దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ ప్రవేశాల కొరకై నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినట్టు కోదాడ రేస్ ఐఐటి అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం కళాశాలలో అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు ఎస్ దీక్షిత 98.79, పి సూర్య ప్రకాష్ 98.43, ఎస్డి హుజాఫా 98.34, పి రోహిత్ రెడ్డి 98.02,

ఈ విజయం సాధ్యమైందన్నారు. గతంలో కూడా అనేక ప్రవేశ పరీక్ష ఫలితాలలో తమ రేస్ కళాశాల విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారని అన్నారు. దూరప్రాంతాలకు వెళ్లకుండా కోదాడ పట్టణంలోనే అత్యున్నత విలువలతో తక్కువ ఫీజులతో మెరుగైన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కృష్ణారావు, త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాసరావు విద్యార్థుల తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమది ఒంటరి పోరాటమే

**బెంగాల్లో వరుసగా నాలుగోసారి విజయం సాధిస్తాం**

**సిఎం మమతా బెనర్జీ ఆసక్తికర వ్యాఖ్యలు**

కోల్‌కతా, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 12: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ ఒంటరి పోరాటంచేస్తుందని ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో 2026 ఏప్రిల్-మే నెలల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ ఒంటరిగానే పోటీ చేస్తుందని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పార్టీ శాసనసభాపక్ష సమావేశంలో ప్రకటించారు. పార్టీ అధికార పత్రిక జాగో బంగ్లా ఈ విషయం వెల్లడించింది. తమకు ఎవరి మద్దతు అవసరం లేదని కూడా స్పష్టంచేసింది. ఇండియా బ్లాక్‌లోని కాంగ్రెస్, తదితర పార్టీలతో పొత్తు లేకుండా టీఎంసీ ఒక్కటే మూడింట రెండు వంతుల మెజారిటీతో గెలిచి బెంగాల్‌లో వరుసగా నాలుగోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని మమత ధీమా ప్రకటించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు వేర్వేరుగా పోటీచేయడం వల్ల ఓట్లు చీలి భాజపా గెలవడంతో అందరికీ భయం పట్టుకున్నందునే తృణమూల్ ఇలాంటి అనవసర వ్యాఖ్యలు చేస్తోందని పశ్చిమ బెంగాల్ కాంగ్రెస్ పార్టీ వ్యాఖ్యానించింది. మరోవైపు ఢిల్లీలో ఉచితాలు పంచినా ఆప్ ఓడిపోయినట్లే బెంగాల్‌లో కూడా టీఎంసీ పరాజయం పాలవుతుందని రాష్ట్ర భాజపా నాయకులు హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్ వెన్నుపోటు వల్లే ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఓడిపోయిందని, ప్రతిపక్ష ఇండియా కూటమిలో కొనసాగే హక్కు కాంగ్రెస్‌కు లేదని టీఎంసీ లోక్ సభ సభ్యుడు కీర్తి ఆజాద్ ఢిల్లీలో విమర్శించారు. కాంగ్రెస్ మునిగిపోతున్న పడవ అయినా అది మిత్రపక్షాలను వెన్నుపోటు పొడుస్తూనే ఉందని వ్యాఖ్యానించారు.

భాజపా ఇతర పార్టీలతో కలసి రాష్ట్రాల్లో అధికారంలోకి వచ్చిందనే వాస్తవాన్ని కాంగ్రెస్ గ్రహించడం లేదన్నారు. కాంగ్రెస్‌కు దురహంకారం ఎక్కువని, ఇండియా కూటమికి మమతా బెనర్జీయే నాయకత్వం వహించాలని ఆజాద్ పేర్కొన్నారు. మరోవైపు ఇండియా కూటమి లోక్‌సభ ఎన్నికల్లో భాజపాను ఓడించడానికి ఏర్పడిందని, రాష్ట్రాల్లో కూటమి కట్టే విషయమై విడిగా చర్చిస్తామని కాంగ్రెస్ నాయకుడు ఉజ్వల్ రమణ్ సింగ్ వివరించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తుకు ఆప్ నిరాకరించడం వల్లనే విడిగా పోటీచేశామని కాంగ్రెస్ తెలిపింది.

## అధికారుల నిర్లక్ష్యం వల్ల పక్కదారి పడుతున్న మీషన్ భగీరథ నీరు

నిర్మల్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 12: నిర్మల్ జిల్లా: తానూర్ మండలంలోని పలు గ్రామాల్లో త్రాగునీటి కొరత తీవ్రమవుతోంది. నీటి కోసం ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, అధికారుల నిర్లక్ష్యం కారణంగా మీషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీరు యథేచ్ఛగా పంట పొలాలకు పారుతోంది. బోరిగాం గ్రామంలోని బాలాజీ గుట్ట సమీపంలో కొందరు రైతులు మొక్కజొన్న పంటకు నీటిని వాడుతున్నారు. అదేవిధంగా, హిప్నెల్లి గ్రామ సమీపంలో రైతులు మెయిన్ లైన్ పైపులకు అనధికారికంగా పాయిపులు బిగించి పంట పొలాలకు నీటిని పంపిస్తున్నారు. రాత్రి వేళల్లో ఈ కార్యకలాపాలు మరింత విస్తృతమవుతున్నాయి. వేసవి ప్రారంభంతో తాగునీటి కోసం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. హిప్నెల్లి గ్రామ ప్రజలు నీటి కొరత కారణంగా పాత ఊరికి కాలినడకన వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితిపై మీషన్ భగీరథ అధికారులు స్పందించకపోవడంతో స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని, మెయిన్ లైన్ పైపులకు అనధికారిక అనుసంధానాలను తొలగించి, నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని, నీటి సరఫరాను పునరుద్ధరించి, ప్రతి గ్రామానికి తగిన నీరు అందేలా చూడాలని, వేసవిలో త్రాగునీటి కొరత నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు స్థానిక అధికారులు, జిల్లా యంత్రాంగం ఈ విషయంపై వెంటనే స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

## జిల్లాలో 22,670 ఎకరాల్లో పంటలు



జయశంకర్ భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 12: భూపాలపల్లి జిల్లాలో రబీ సీజన్లో వరి 85,675 ఎకరాల్లోను, మొక్కజొన్న 16,843 ఎకరాల్లోను ఇతర మరియు ఉద్యాన పంటలతో కలిపి 22,670 ఎకరాలు సాగు అయినట్లు జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్ తెలిపారు. ఈ సాగు విస్తీర్ణం జిల్లా మొత్తం 1,25,118 ఎకరాలుగా ఉందని ఈ విస్తీర్ణానికి అవసరమైన యూరియా 18,800 టన్నులుగా అంచనా వేయడం జరిగిందని తెలిపారు. అయితే ఇప్పటికే మన జిల్లాలో రైతాంగం నవంబర్ మొదటివారం నుంచి ఇప్పటివరకు 10,513 టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే మన జిల్లాలో యూరియా నిల్వలు నేటి 2570 టన్నులు నిల్వ ఉందని తెలిపారు. ఇంకా మన జిల్లాకు 5,717 టన్నులు అవసరం ఉందని, ఫిబ్రవరి మార్చి నెలలో రైతాంగానికి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. మన జిల్లాకు మార్కెఫెడ్ ద్వారా 2 వేల టన్నులు యూరియా కమిషనర్ కేటాయింపు చేయడం జరిగిందని తెలిపారు. కాబట్టి యూరియా విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అలాగే డీలర్లు వద్ద కూడా యూరియా అందుబాటులో ఉంటుందని తెలిపారు. మన జిల్లాలో దాదాపుగా అన్ని ఎరువుల దుకాణాలలో నానో యూరియా అందుబాటులో ఉందని, ఇది యూరియా కంటే కూడా ఉత్తమంగా పనిచేస్తుందని అని శాస్త్రవేత్తలు నిర్ధారణ చేశారని తెలిపారు. కాబట్టి రైతాంగం అందుబాటులో ఉన్న నానో యూరియాను కూడా సమర్థవంతంగా వాడుకొని తమ పంటల దిగుబడిని సాదించాలని ఆయన సూచించారు.

## ఐఐటి జేఈఈ మెయిన్స్ లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఎన్‌ఆర్‌ఎస్ కాలేజ్




సూర్యపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 12: జాతీయస్థాయి ప్రవేశ పరీక్ష ఐఐటి జేఈఈ మెయిన్స్ ఫలితాలను మంగళవారం ప్రకటించారు. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్‌ఆర్‌ఎస్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమికి చెందిన విద్యార్థి కొలిశెట్టి వంశీ 95.37 పర్సంటేయల్ తో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాడు. వంశీతోపాటు కళాశాల చెందిన పలువురు విద్యార్థులు 90పర్సంటైల్ తో మంచి ఫలితాలు సాధించారు. సాధారణ స్థాయిలో వున్న విద్యార్థులతో ఈ విధంగా అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణు గోపాల్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేజ్ స్థాపించిన మొదటి బ్యాచ్ లోనే తమ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులతో జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించాలనే తమ ఆశయ సాధనకు ఈ ఫలితాలు ప్రోత్సాహం అందించాయని తెలిపారు. మంచి విద్యాబోధన, అంకిత భావం కల అధ్యాపకులతో తాము సాధారణ స్థాయిలో వున్న విద్యార్థులతో ఈ ఫలితాలు సాధించినట్లువారు తెలిపారు. ఇందుకు సహకరించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వదేశీ భావజాలంతో దేశం ఆర్థికంగా మనుగడ సాధిస్తుంది

**స్వదేశీ మేళాతో ఉత్పత్తులు, వ్యాపారులకు, కళాకారులకు గుర్తింపు**



కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 12: స్వదేశీ జాగరణ మంచ్ నిర్వహిస్తున్న స్వదేశీ మేళాతో స్థానిక కళాకారులు ఉత్పత్తులు వ్యాపారులను అమితంగా ప్రోత్సహించడం అభినందనీయమని స్వదేశీ భావజాలం కలిగి ఉండి స్వదేశీ వస్తువులను కొనుగోలు చేయడం వల్ల దేశానికి ఆర్థిక ప్రయోజనమే కాకుండా కుటుంబం గ్రామం రాష్ట్రం దేశం మొత్తం స్వయం సమృద్ధిని సాధిస్తుందని స్వాలంబి భారత్ అభియాన్ ప్రాంత కో కన్వీనర్ ఇంద్రసేనారెడ్డి స్వదేశీ జాగరణ మంచ్ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి జగదీష్ జి రాష్ట్రీయ స్వయంసేక్ సంఘ్ తెలంగాణ పూర్వ సంఘ్ చాలాక్ బుర్ర దక్షిణామూర్తి అన్నారు. బుధవారం స్వదేశీ మేళా ప్రారంభోత్సవ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన వారూ మాట్లాడుతూ ముఖ్యంగా స్వదేశీ అనేది మన స్వయం సమృద్ధి తో పాటు దేశ ఆత్మ నిర్భరతను అన్ని రంగాల్లో సహకారం చేసే అద్భుత తారక మంత్రమన్నారు. ముఖ్యంగా స్వదేశీ వస్తువుల తయారీ దిగుమతి చేసుకున్న వస్తువులపై ఆధారపడటాన్ని అధిగమించడంలో సహాయపడుతుందని ప్రజలు స్వదేశీ వస్తువులు ఉత్పత్తులను ఉపయోగించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చా రు. ప్రధానంగా స్వదేశీ వస్తువుల తయారీదారుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలు, ప్రయోజనాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వదేశీ మేళా ప్రోగ్రాంలో భాగంగా పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించారు. విద్యా తో పాటుగా ఉద్యోగం, వ్యాపారంలల్లో రాణించలని, ఉద్యోగం ఇచ్చే స్థాయి కి ఎదగాలనిఈ వర్క్ షాప్‌కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ సూపరిండెంట్ సుంకర శ్రీనివాస్ ఐ వి వై స్కూల్ చైర్మన్ పసువుల మహేష్ సూచించారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై పై సూచనలు చేసి, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దికోవడానికి పలు ఉదాహరణలు చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు ముక్క హరీష్ బాబు, గంప వెంకట్, కళ్లెం వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా పోరాడుదాం

**-బీసీలకు జరిగే నష్టాన్ని నివారిద్దాం**

**-బీసీ సదస్సును విజయవంతం చేద్దాం**

**-రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్**

రాజన్న సిరిసిల్ల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 12: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల సర్వేను స్వాగతిస్తున్నామని కానీ పారదర్శకంగా, పటిష్టవంతంగా, సంపూర్ణంగా, శాస్త్రీయంగా జరుగక పోవడం వలన బీసీలకు జరుగనున్న నష్టాన్ని బీసీ సంఘాలన్నీ ఏకమై రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా పోరాడే సమయం ఆసన్నమైనందున భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేద్దాం. త్వరలో రాజకీయాలకు అతీతంగా వేములవాడలో జరుగనున్న బీసీ సదస్సును సమిష్టిగా విజయవంతం చేద్దామని రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం జిల్లా అధ్యక్షులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ పొలాస నరేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ కుల సర్వే నివేదికలో గత ప్రభుత్వ హయంలో జరిపిన సర్వేలో కంటే ప్రస్తుత సర్వేలో 5 శాతం బీసీలు తగ్గారని, గత ప్రభుత్వ సర్వేలో బీసీల జనాభా 51శాతం లెక్కన కోటి 85 లక్షలు ఉన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే లో బీసీల జనాభా 46 శాతం లెక్కన కోటి 60 లక్షలు ఉన్నారు. గతంలోని సర్వే కంటే ప్రస్తుత సర్వేలో బీసీలు పెరుగాల్సింది పోగా, సుమారు 5 శాతం తగ్గడం విడ్డూరంగా ఉందని, సుమారు 21 లక్ష మంది బీసీలు తగ్గారని అన్నారు. మొక్కుబడిగా, నిర్లక్ష్యంతో సర్వే చేయడంతో పాటుగా, సర్వే అధికారులు ఇంటికి వచ్చిన సమయంలో ఇంటికి తాళాలు ఉండడం, కొంత మంది ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ రిత్యా తదితర పనులపై వెళ్ళడం వల్ల, కొంత మంది వలస పోవడం వలన మరి కొంత మంది సర్వే పైన అపనమ్మకంతో సమాచారాన్ని అందించక తిరస్కరించడం వల్ల, ఇండ్లు లేనివారిని, రోడ్ల పక్కన నివసించేవారినీ కవర్ చేయక పోవడం వలన సమగ్ర కుటుంబ కులగణన సర్వే అసంపూర్తిగా జరిగి అనుకున్న లక్ష్యాలను సాధించలేక తప్పుల తడకగా మారింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల సర్వే నివేదికను అన్ని కులాలతోపాటుగా, మేధావులు, సామాజిక వేత్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని చిత్తశుద్ధితో, ఆత్మశుద్ధితో మల్లి రీసర్వే జరిపి బీసీలకు ద్రోహం తలపెట్టకుండా, న్యాయం జరిగే విధంగా, న్యాయ నిపుణుల పర్యవేక్షణలో సర్వే జరిపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. లేనియెడల బీసీల మహోద్యమం ఆరంభం అవుతుందని మరో తెలంగాణ ఉద్యమం తరహా పోరాటానికి బీసీ లు అందరు సన్నద్ధం అవుతున్నారు అన్నారు. రాబోవు రోజుల్లో బీసీలు రాజ్యాధికారం కోసం బీసీలు ఐక్యంగా ఉండి పొరటంకై ముందడుగు వేద్దాం బీసీల ఐక్యతను చాటుదాం జనాభా ప్రాతిపదికపై బీసీల హక్కులను సాధించుకుందాం అన్నారు.

## గిరిజన గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే

ఆదిలాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 12: ఆదిలాబాద్ జిల్లా: మండలంలోని నక్కర్ వాడ గ్రామ పంచాయతీలో గల మారుమూల గిరిజన గ్రామాలైన కొత్తపల్లి మరియు రేండ్లపల్లి గ్రామాల్లో బుధవారం స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాధవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ను ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముందుగా గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ... రాబోయే రోజులలో ఎలాంటి సమస్యలను ఉన్నా తనని సంప్రదించవచ్చుని ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ సంధ్యారాణి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ తో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఎల్వోసి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**-చిక్సిత కోసం రెండు లక్షల ఎల్వోసి చెక్కు అందజేత**



మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 12: నియోజకవర్గ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం పలిమెల గ్రామానికి చెందిన మేడిగడ్డ వెంకటయ్య ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కాగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతు సహాయం కొరకు తెలంగాణ రాష్ట్ర ఐటి పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని సంప్రదించగా వెంటనే స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త వీరికి రెండు లక్షల ఎల్వోసి మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు బుధవారం వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్వోసి పత్రాలను అందజేశారు. రెండు లక్షల ఎల్వోసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు వెంకటయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



తిరుపతి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12: వైఎస్ఆర్‌సీపీ పరిస్థితిని మళ్లీ గాడిన పెట్టేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా చేరికల్ని ప్రోత్సహిస్తున్నారు. ఇటీవలే శైలజానాథ్ ను చేర్చుకున్న ఆయన ఉండవల్లి అరుణ్ కుమార్ తో పాటు పలువురు కాంగ్రెస్ సీనియర్లను ఆహ్వానించినట్లుగా ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో ఖాళీగా ఉన్న ఇతర నేతల్ని కూడా చేర్చుకునే ఆలోచనలు చేస్తున్నారు. నగరి నియోజకవర్గంలో తాజాగా మాజీ మంత్రి గాలి ముద్దుకృష్ణమనాయుడు కుమారుడు గాలి జగదీష్ ను పార్టీలో చేర్చుకోవాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది. రెండు రోజుల్లో ఆయనకు పార్టీ కండువా కప్పే అవకాశం ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న గాలి భాను ప్రకాష్ .. ముద్దుకృష్ణమనాయుడు మొదటి కుమారుడు. ఆయన రెండో కుమారుడు జగదీష్. ఆయన కూడా నగరి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని అనుకుని చాలా కాలంగా ప్రయత్నిస్తున్నారు. గాలి జగదీష్ కు.. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న ఆయన సోదరుడు గాలి భానుప్రకాష్ కు సరిపడటం లేదు. తండ్రి చనిపోయాక ఎవరి దారి వారిదయింది. ఓ సందర్భంలో ఇద్దరూ టీడీపీ టిక్కెట్ కోసం పోటీ పడ్డారు. కానీ చంద్రబాబు భాను ప్రకాష్ వైపే మొగ్గారు. తల్లి మద్దతు జగదీష్ కే ఉంది. అయితే జగదీష్ మామ కర్ణాటకకు చెందిన ఓ రాజకీయ నేత. ఆయన సాయంతో ఇప్పుడు వైసీపీలో టిక్కెట్ హామీతో చేరేందుకు సిద్ధమయ్యారన్న ప్రచారం నగరిలో జరుగుతోంది. అయితే నగరి నియోజకవర్గంలో కీలక నేతగా రోజా ఉన్నారు. అక్కడ్నుంచి రెండు సార్లు గెలిచారు. మంత్రిగా చేశారు. గత ఎన్నికల్లో ఓడిపోయారు. ఇటీవల మళ్లీ తన నియోజకవర్గంలో యాక్టివ్ గా తిరుగుతున్నారు. ఇలాంటి సమయంలో ఆమెకు పోటీగా మరో నేతను చేర్చుకుంటే రోజా మనస్తాపానికి గురయ్యే అవకాశం ఉంది. గాలి జగదీష్ చేరిక అంశంపై రోజాకు సమాచారం ఇవ్వలేదు కానీ.. విషయం మాత్రం ఆమెకు తెలిసిందని అంటున్నారు. జగదీష్ ను చేర్చుకోవద్దని పార్టీ హైకమాండ్ కు ఆమె చెప్పినట్లుగా వైసీపీ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. జగన్ మాత్రం ఇప్పుడు నియోజకవర్గాల్లో నస్పెండ్ చేశారు. నగరి నియోజకవర్గంలో గాలి ముద్దుకృష్ణమనాయుడు తెలుగు దేశం పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు. 2014 ఎన్నికల్లో ఆయన ఓడిపోగా.. ఎమ్మెల్సీ పదవి దక్కింది. అయితే ఆయన అకాల మరణం తర్వాత అక్కడ పరిస్థితులు మారిపోయాయి.. ఎమ్మెల్సీ సీటు కోసం ఇద్దరు కుమారులు (భాను ప్రకాష్, జగదీష్ ప్రకాష్)లు పోటీపడ్డారు. రాజకీయవారసత్వంపై ఇద్దరి మధ్య కొద్దిరోజులు వార్ నడిచింది.. చివరికి ముద్దుకృష్ణమనాయుడు సతీమణి సరస్వతికి ఎమ్మెల్సీగా అవకాశం దక్కింది. ఆ తర్వాత ఇద్దరు కుమారుల మధ్య విభేదాలు అలాగే కొనసాగాయి.. ఇద్దరు నగరి టీడీపీ ఇంచార్జ్ పదవిని ఆశించారు. కానీ భాను ప్రకాష్‌కు ఇంఛార్జ్ పదవి దక్కడంతో జగదీష్ సొంతంగా నియోజకవర్గంలో కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలో 2019 ఎన్నికల్లోల భాను ప్రకాష్‌కు టీడీపీ టికెట్ కేటాయించింది.. ఆయన ఎన్నికల్లో ఓడిపోయారు. దీంతో జగదీష్ తనకు మళ్లీ అవకాశం వస్తుందని భావించారు.. నియోజకవర్గంలో యాక్టివ్ అయ్యారు. భాను ప్రకాష్, జగదీష్‌లు టికెట్ కోసం పోటీపడ్డారు.. 2024 ఎన్నికల సమయంలో కూడా టీడీపీ భాను ప్రకాష్‌కు సీటు కేటాయించగా రోజాపై విజయం సాధించారు. జగదీష్ నగరిలో ఆయన పని ఆయన చేసుకుంటున్నారు. అయితే ఇప్పుడు జగదీష్ వైఎస్సార్‌సీపీలో చేరబోతున్నారని ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే నగరిలో అన్నదమ్ముల సవాల్ అన్న రేంజ్‌లో రాజకీయాలు నడుస్తాయి.. అలాగే మాజీ మంత్రి రోజా జగదీష్‌తో కలిసి రాజకీయాలు చేస్తారా అన్నది చూడాలి. అయితే జగదీష్ మామకు కూడా రాజకీయ నేపథ్యం ఉందంట.. ఆయన కర్ణాటకలో మంత్రి కూడా పనిచేసినట్లు తెలుస్తోంది. దాంతో నగరిలో అంతా సద్దుమణిగిపోయిందని అనుకున్నారు కానీ.. అలాంటి పరిస్థితి లేదని.. తాజా పరిణామాలు నిరూపిస్తున్నాయి. గాలి జగదీష్ ను వైసీపీలో చేర్చుకుంటే రోజా ఎలా స్పందిస్తారన్నది ఇప్పుడు ఆ పార్టీలో హాట్ టాపిక్ గా మారింది.

వచ్చిందంటే చాలు హైదరాబాద్ నగరవాసులను నీటి కష్టాలు వెంటాడుతాయి. భూగర్భ జలాలు అడుగంటి పోతుండటంతో ప్రతి ఏడాది ఇదే పరిస్థితి ఉంటుంది. ఆసారి కూడా సమ్మర్‌లో నేటి కష్టాలు తప్పేలా లేవు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అత్యధిక ప్రాంతాల్లో గత ఏడాదికంటే భూగర్భ జలాలు గణనీయంగా తగ్గాయి. గ్రేటర్ పరిధిలో అవుటర్ రింగ్ రోడ్డు వరకు 53 ప్రదేశాల్లో భూగర్భ జలాల వివరాలను తెలంగాణ ప్రభుత్వ భూగర్భజల వనరులశాఖ విశ్లేషించింది. ఈ విశ్లేషణలో గతేడాది జనవరి కంటే ఈ ఏడాది జనవరిలో భూగర్భ జల మట్టాలు 1.33 మిటర్లు తక్కువగా ఉన్నట్లు తేలింది. నగర వ్యాప్తంగా 53 ప్రాంతాల్లో విశ్లేషించగా.. 33 ప్రాంతాల్లో భూగర్భజలాలు తగ్గాయి. 2024 జనవరి కంటే జలాలు అడుగంటిపోగా.. మరో 20 ప్రాంతాల్లో మెరుగ్గా ఉన్నట్లు వెల్లడించారు. జనవరి చివరి నాటికి నగరంలో సగటున 9.46 మిటర్ల లోతున భూగర్భ జలాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శివారు ప్రాంతాల్లో మాత్రం భూగర్భ జలాలు పెరిగాయి. మెయిన్ సిటీలో మాత్రం గణనీయంగా తగ్గాయి. 2024 డిసెంబరు, ఈ ఏడాది జనవరి చివరి నాటికి హైదరాబాద్ నగరంలో 0.58 మిటర్ల మేర భూగర్భ జలాలు తగ్గినట్లు గుర్తించారు. రికార్డు స్థాయిలో కూకట్‌పల్లి ప్రాంతంలో 25.9 మిటర్ల లోతుకు భూగర్భ జలాలు పడిపోయాయి. ఆ తర్వాత స్థానంలో 24.71 మిటర్ల లోతుతో మల్కాజిగిరి రెండో స్థానంలో ఉంది. 20.08 మిటర్లతో ఎస్సార్ నగర్ మూడో స్థానంలో ఉంది. ఈ ప్రాంతాలతో పాటుగా.. ఎర్రగడ్డ, యాప్రాల్, ఫతేనగర్, దూలపల్లి, శంబీపూర్, చెంగిచెర్ల, చాంద్రాయణగుట్ట, మేడిపల్లి, హస్మత్‌పేట, గుండ్ల పోచంపల్లి, ఉప్పల్, పటాన్‌చెరు, రామచంద్రాపురం, మేడిపల్లి, జీడిమెట్ల, కుత్బుల్లాపూ ర్‌లలో పదిమిటర్లు కంటే ఎక్కువ లోతున భూగర్భ జలాలు పడిపోయినట్లు తెలిపారు. ఫిబ్రవరి నెలలోనే ఇంత లోతున భూగర్భ జలాలు ఉంటే.. ఎండలు ముదిరితే మరింత లోతుకు వెళ్లే ప్రమాదం ఉందని నిపుణలు అంటున్నారు. వీటిని బట్టి ఈసారి నగరవాసులకు నీటి కష్టాలు తప్పేలా కనిపించటం లేదని చెబుతున్నారు.

---

# బీసీ కార్డుతో వస్తున్న గులాబీ నేత



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12: బీసీ కులగణన అంశాన్ని అస్త్రంగా మల్చుకునే ప్రయత్నం చేస్తోందట బీఆర్ఎస్. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ..చట్టపరంగా కుదరకపోతే..పార్టీ పరంగా ఇస్తామంటూ చెప్తోంది. అయితే కులగణన ప్రక్రియనే సరిగ్గా జరలేదని..రీసర్వే చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. బీసీ జనాభాను ఐదున్నరశాతం తగ్గించారని, దాదాపు 22 లక్షల మంది ఉన్నవారిని లేనట్లుగా చూపించారని ఆరోపిస్తున్నారు బీఆర్ఎస్ నేతలు. ఇదే అంశాన్ని హైలెట్ చేయాలని ఫిక్స్ అయిందట గులాబీ పార్టీ. అందుకే ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీసీ నేతలతో వరుసగా భేటీ అవుతూ..కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాటను తప్పిందని ఎక్స్‌పోజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా కామారెడ్డి వేదికగా బీసీ సభ నిర్వహించి..సమరం శంఖం పూరించబోతుందట. ఈ సభకు గులాబీ దళపతి కేసీఆర్ హాజరు కాబోతున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కులగణనతో తమకు ఎంతో మైలేజ్ వస్తుందని హస్తం పార్టీ నేతలు భావిస్తే.. అంతా తప్పుల తడక అని ప్రతిపక్షాలతో పాటు బీసీ సంఘాలు గళమెత్తుతున్నాయి. దీంతో రాజకీయమంతా బీసీ జనాభా చుట్టే తిరుగుతోంది. కులగణన, బీసీ రిజర్వేషన్ల అంశాలు ప్రతిపక్షాలకు అస్త్రంగా మారాయి. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ బీసీ కులగణను పొలిటికల్ ఎజెండాగా మార్చుకుంటుంది. కులగణన సర్వే రిపోర్ట్ ఓ చిత్తు కాగితంతో సమానమని, ఈ మాట కాంగ్రెస్ ఎమ్మెల్సీనే స్వయంగా చెప్పారని రేవంత్ సర్కార్‌ను కార్నర్ చేస్తున్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే పార్టీ బీసీ నేతలతో సమావేశమై చర్చించారు. కులగణనపై సాకులు చెప్పొద్దని..రీ సర్వే చేయించాలని డిమాండ్ చేశారు. అయితే ఇన్నాళు సైలెంట్‌గా ఉండి, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను గమనిస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్..బీసీ కులగణన అంశంతోనే మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికలకు ముందు కామారెడ్డి వేదికగానే బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించింది కాంగ్రెస్ పార్టీ. అదే కామారెడ్డి వేదికగా బీసీ రిజర్వేషన్లు, కులగణన అంశంపై పోరు మొదలు పెట్టేందుకు బీఆర్ఎస్ ప్లాన్ చేస్తోంది. ఈ నెలాఖరులో కామారెడ్డిలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది కారు పార్టీ. కామారెడ్డి బీసీ ఆందోళన సభకు అధినేత కేసీఆర్ హాజరవ్వనున్నారని, అక్కడి నుంచే ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై సమర శంఖం పూరిస్తారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. అన్నీ గంభీరంగా గమనిస్తున్నానని, తాను కొడితే మాములుగా ఉండదని చెప్పిన కేసీఆర్..కామారెడ్డి నుంచి సింహగర్జన స్టార్ చేయనున్నారట. సభ పెడితే బీసీ కులగణనపై నిరసన తెలపడంతో పాటు..కేసీఆర్ రంగంలోకి దిగితే స్థానిక సంస్థల్లో పార్టీకి లాభం చేకూరుతుందని కేటీఆర్ సహా ముఖ్యనేతలం తా భావిస్తున్నారట. అందుకే సార్ రంగంలోకి దిగబోతున్నారని చెబుతున్నారు గులాబీ పార్టీ లీడర్లు. బీసీ సభతో కేసీఆర్ పొలిటికల్‌గా యాక్టీవ్ అయితే..ఇప్పుడున్న పరిస్థితుల్లో బీఆర్ఎస్‌కు చాలా ప్లస్ అవుతుందంటున్నారు పార్టీ నేతలు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని..గులాబీ దళపతి పొలిటికల్ పిచ్‌లోకి దిగడానికి ఇదే సరైన టైమ్ అని భావిస్తున్నారు. బీసీ సభ తర్వాత కేసీఆర్ పోరు ఎలా ఉండబోతోందో చూడాలి మరి.

# 1000 ఎకరాలు... 20 వేల కోట్లు..

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12: హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాల్లోని ప్లాట్లను విక్రయించేందుకు హెచ్ఎండియే మరోసారి సిద్ధమవుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కోకాపేట, మోకిలా, తొర్రూర్, బహదూర్‌పల్లి తదితర ప్రాంతాల్లో హెచ్ఎండీఏ భూములను ఆన్‌లైన్‌లో వేలం వేసింది. కోకారపేటలో రికార్డు స్థాయిలో ఎకరం రూ.100 కోట్లు ధర పలికింది. అయితే అప్పట్లో తొర్రూర్‌లో 117 ఎకరాల్లో 1000 ప్లాట్లతో హెచ్ఎండీఏ వెంచర్ వేసింది. అందులోని కొన్ని పాట్లు అమ్ముడుపోయాయి. బహదూర్‌పల్లిలో 40 ఎకరాల్లో 101 ప్లాట్లు, మోకిలలో 165 ఎకరాల్లో 1321 ప్లాట్లు వేలంలో అమ్ముడు పోయాయి. అవన్నీ కూడా భారీగా ధర పలికింది. అయితే తొలి వాయిదా చెల్లింపు విషయంలో చాలామంది చేతులు ఎత్తేశారు. ప్రస్తుతం ఈ లేఅవుట్లలో 80 శాతం ప్లాట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిని గుర్తించి మరోసారి వేలం వేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అయితే కోకాపేట తదితర ప్రాంతాల్లో భూములు రికార్డు ధర పలకటం వెనకు కుట్ర ఉందనే ఆరోపణలు వచ్చాయి. ప్రైవేటు భూములు ఉన్న కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉద్దేశపూర్వకంగా అక్కడ ధరలు పెంచేందుకు ఆన్‌లైన్‌లో అధిక ధరకు కోట్ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే.. ఆయా ప్రాంతాల్లోని భూములు, ప్లాట్ల ఆన్‌లైన్ వేలానికి సంబంధించి ప్రస్తుతం నిర్ణయం తీసుకోవడానికి హెచ్ఎండీఏ మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. రియల్ ఎస్టేట్‌పై మార్కెట్‌లో నెలకొన్న కొంత స్తబ్దత ప్రభావం వేలంపై పడే ఛాన్స్ ఉందని భావిస్తున్నారు. ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు రూ.20 వేల కోట్ల వరకు అవసరమని అంచనా. హెచ్ఎండీఏ పరిధిలో దాదాపు 1000 ఎకరాలకు పైనే ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయి. కొన్ని లేఅవుట్లలో ప్లాట్లు విక్రయించగా.. అందులో కొన్నింటికి డబ్బులు చెల్లించకపోవడంతో కేటాయింపులు క్యాన్సిల్ అయ్యాయి. ఇలాంటి ప్లాట్లను ఇప్పటివరకు 500 వరకు గుర్తించగా.. వీటిని విక్రయించి రూ.1000 కోట్లు ఆర్జించాలని ప్లాన్ చేస్తోంది. ఇప్పుడిప్పుడే రియల్ ఎస్టేట్ మార్కెట్ పుంజుకుంటుండగా.. పూర్తిస్థాయిలో ఊపు వచ్చిన తర్వాత వేలం వేస్తే మంచి డిమాండ్ ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. త్వరలోనే వేలంపై నిర్ణయం తీసుకుంటామని చెబుతున్నారు.

# బీరు బాటిల్‌పై రూ.10 వడ్డన..




హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12: ఫిబ్రవరిలోనే ఎండలు మండుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 35 డిగ్రీలకుపైగా నమోదువుతున్నాయి. విద్యుత్ వినియోగంపెరిగింది. ఇలాంటి తరుణంలో మందు బాబులు చల్లటి బీర్లు కోరుకుంటున్నారు. ఈ క్రమంలోనె రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు షాక్ ఇచ్చాయి. మద్యం ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. వాతావరణంలో మార్పులతో ఈసారి ఫిబ్రవరిలోనే భానుడు భగ్గుమంటున్నాడు. వేడి, ఉక్కపోత పెరుగుతోంది. దీంతో ఫ్యాన్లు, కూలర్ల వినియోగం పెరిగింది. ఈ తరుణంలో శీతల పానీయాల అమ్మకాలూ ఊపందుకున్నాయి. ఇక మందుబాబులు చల్లని బీర్లు కోరుకుంటున్నారు. దీంతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలుమందు బాబులకు షాక్ ఇచ్చాయి. ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. ఏపీలో రూ.99 అమ్మే బ్రాండ్, బీరు మినహా మిగతా అన్ని రకాల మద్యం బ్రాండ్ల ధరలను పెంచింది ఎక్సైజ్ శాఖ, విదేశీ తయారీ మద్యం, విదేశీ మద్యంపై అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ విధించనుంది. రిటైల్ విక్రాయాల మార్జిన్‌ను ఇటీవల 14.5 శాతం నుంచి 20 శాతానికి పెంచిన ప్రభుత్వం తాజాగా మళ్లీ పెంచింది. తాజాగా ఏపీలో మద్యం ధరలు ప్రతీ బాటిల్‌పై రూ.10 పెంచినట్లు ఎక్సైజ్ శాఖమిషనర్ నిశాంత్‌కుమార్‌తెలిపారు. ధర రూ.15 నుంచి రూ.20 వరకు పెరిగినట్లు జరుగుతున్న అసత్య ప్రచారం నమ్మొద్దని కోరారు. బ్రాండ్, సైజ్‌తో సంబంధం లేకుండా ప్రతీ బాటిల్‌పై రూ.10 పెంచినట్లు పేర్కొన్నారు. రూ.99 లిక్కర్, బీర్ల ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదని వెల్లడించారు. కొత్త ధరలను మద్యం షాపులన్నీ ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ పెంపు నుంచి అమలులోకి వస్తాయని తెలిపారు. ఇక తెలంగాణలో బీర్ల ధరలు పెంచుతూ ఎక్సైజ్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ధరలు పెంచాలని తయారీ కంపెనీలు ఎప్పటి నుంచో కోరుతున్నాయి. అయితే గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఏడాదిగా వాయిదా వేస్తూ వచ్చాయి. చివరకు ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. బీర్లపై 15 శాతం ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పెరిగిన ధరలు మంగళవారం(ఫిబ్రవరి 11)నుంచే అమలులోకి వస్తాయి. జస్టిస్ జైస్వాల్ కమిటీ సిఫారసుల మేరకు ధరలు పెంచారు. దీంతో రేపటి నుంచి అన్ని బ్రాండ్ల బీర్ల ధరలు 15 శాతం పెరగనున్నాయి.

# టెస్టుల పేరుతో దోపిడీ...

వరంగల్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12: తెలంగాణలోని పలు ఆస్పత్రుల తీరు రోజురోజుకూ వివాదాస్పదంగా మారుతోంది. కొందరు డాక్టర్లు పేదలను దోపిడీ చేస్తున్నారు. డయాగ్నస్టిక్ సెంటర్లు, ఆర్ఎంపీలతో కుమ్మక్కై కమిషన్లు దండుకుంటున్నారు. అవసరం టెస్టులు చేస్తున్నారు. మందులు అంటగడుతున్నారు. ఇన్నాళ్లు డాక్టర్ల దగ్గరకు వెళ్తే రోగం నయం అయ్యేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. వారు చేసే పనులు చూసి రోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని ఆసుపత్రుల్లో అడుగు పెట్టగానే రకరకాల పరీక్షలు చేయడం, అవసరం లేకున్నా మందులు రాయడం, ఆపరేషన్లు చేస్తూ దోపిడీ చేస్తున్నారు. దీంతో హెల్త్ కార్డు ఉన్నవారు, డబ్బున్న వారు మాత్రమే ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితులు ఏర్పడ్డాయి. పేదలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తే.. ఉన్న ఆస్తులు, అవయవాలు అమ్ముకోవాల్సిన దుస్థితి నెలకొంది. కొందరు ప్రైవేట్ డాక్టర్లు కమిషన్లకు కక్కుర్తిపడి అవసరం లేకున్నా.. ప్రైవేటు డయాగ్నస్టిక్ సెంటర్లకు పరీక్షలకు సిఫార్సు చేస్తున్నారు. పక్కా ప్లాన్ ప్రకారం దోపిడీ చేస్తున్నారు. అటు పట్టించుకునే వారు లేక.. డయాగ్నస్టిక్ సెంటర్లు కూడా ఎక్కువ రేట్లు వసూలు చేస్తూ.. డబ్బులు లాగేస్తున్నారు. ఉదాహరణకు.. ఒక రోగి ఆర్ఎంపీ దగ్గరకు వెళ్తే.. అతను ఓ ప్రైవేట్ ఆస్పత్రికి రెఫర్ చేస్తారు. అందుకు సదరు ఆస్పత్రి వారు ఈ ఆర్ఎంపీకి కమిషన్ ఇస్తారు. అక్కడికి వెళ్లాక డాక్టర్ చూసి.. టెస్టులు రాస్తారు. సదరు డయాగ్నస్టిక్ సెంటర్‌కు వెళ్లాలని సూచిస్తారు. ఆ డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు ఈ డాక్టర్‌కు కమిషన్ ఇస్తారు. వచ్చాక మళ్లీ మందుల పేరుతో బాదేస్తారు. ఇలా ఆర్ఎంపీ దగ్గర్నుంచి మొదలుపెట్టి.. మెడికల్



షాపు వరకు నిలువు దోపిడీ చేస్తున్నారు. మెడికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ప్రకారం.. ప్రతి ఆస్పత్రిలో వైద్యుల ఫీజు, రోగ నిర్ధారణ పరీక్షల ఫీజుల వివరాలు రాసిన బోర్డులు పెట్టాలి. అవి రోగులకు కనిపించేలా ఉండాలి. అలా చేయని ఆసుపత్రులు, క్లినిక్‌లు, స్కానింగ్ కేంద్రాలపై వైద్యారోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవచ్చు. కానీ అధిక చార్జీల వసూలు కట్టడి అంశం చట్టంలో లేదు. ఇది ప్రైవేట్ ఆస్పత్రులకు వరంగా మారింది. హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ ఆస్పత్రి డబ్బుల కోసం మరీ దిగజారిపోయింది. మృతదేహానికి ఏకంగా 2 రోజులు ట్రీట్‌మెంట్ చేశారు. దీనిపై మీడియాలో కథనాలు రావడంతో.. మంత్రి దామోదర రాజనర్సింహా ఆగ్రహం వ్యక్తం చేశారు. విచారణకు ఆదేశించారు. దీంతో మదీనాగూడ సిద్ధార్థ ఆస్పత్రిలో అధికారులు తనిఖీలు చేశారు. రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. ఇలా ఎన్నో ఆస్పత్రులు పేదలను దోచుకు తింటున్నాయి.





విజయవాడ, శాసనసభ ప్రతినిధి, ఫిబ్రవరి12: లండన్ ట్రిప్ నుంచి రాగానే ఎన్నికల్లో విజయంపై బోల్డు ధీమా వ్యక్తం చేస్తున్నారు మాజీ ముఖ్యమంత్రి జగన్.. వచ్చే ఎన్నికల్లో గెలిచి ఏకంగా 30 ఏళ్లు అధికారంలో కొనసాగుతానని తన జోస్యం తానే చెప్పేసుకుంటున్నారు. పవర్ పోయి 8 నెలలు కాకుండానే మళ్లీ గెలుస్తాం.. 30 ఏళ్లు నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని పాత పాట అందుకున్నారు. వైసీపీ రాష్ట్రాన్ని ఏలుతుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అక్కడితో ఆగితే బాగుండేదేమో.. కాని ఆ సెల్ఫ్ జాతకం చెప్పుకుంటున్న క్రమంలో ఆయన పార్టీని వీడిన కీలక నేతలు, రాజీనామా చేసిన మాజీ రాజ్యసభ సభ్యుల విశ్వసనీయత గురించి మాట్లాడారు.జగన్ ఆ ప్రెస్‌మీట్లో ముందు తాను చెప్పాలనుకుంది చెప్పేశారు. తర్వాత ఎవరో రిపోర్టర్ అడిగిన ప్రశ్నకు రియాక్ట్ అయిన ఆయన క్రెడిబిలిటీ గురించి లెక్చర్ ఇచ్చారు. అది ఆయన ఉద్దేశపూర్వకంగా మాట్లాడారో? లేకపోతే ఆ ఫ్లోలో అనాలోచితంగా నోరు జారారో కాని అది ఇప్పుడు ఆయనకు బూమరాంగ్ అవుతుంది. జగన్ వ్యాఖ్యలపై అక్రమ ఆస్తుల కేసుల్లో జగన్ సహ నిందితులు, మాజీ ఎంపీలు విజయసాయిరెడ్డి, మోపిదేవి వెంకటరమణలు వెంటనే రియాక్ట్ అయి కౌంటర్ ఇవ్వడంతో.. జగన్ క్రెడిబిలిటీ గురించి మాట్లాడి సెల్ఫ్‌గోల్ చేసుకున్నారన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.ముఖ్యంగా విజయసాయిరెడ్డి వైసీపీ స్థాపన దగ్గర నుంచి జగన్ వెన్నంటే ఉన్నారు.. అంతకు ముందు జగన్ తండ్రి, తాతల హయాం నుంచి ఆడిటర్ అయిన సాయిరెడ్డికి ఆ కుటుంబంతో అనుబంధం ఉంది. జగన్ లోటుపాట్లు, ఆర్థిక మూలాలు, లావాదేవీల లెక్కలు ఒక ఆడిటర్‌గా సాయిరెడ్డి వేళ్ల మీద ఉంటాయి. వైఎస్ ఫ్యామిలీతో ఉన్న అనుబంధంతో ఆయన మొదటి నుంచి జగన్‌కు వీరవిధేయుడిగానే వ్యవహరిస్తూ వచ్చారు. అక్రమాస్తుల కేసులో జగన్‌తో కలిసి 16 నెలలు రిమాండ్ ఖైదీగా గడిపారు . పార్టీ పదవికి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసినప్పుడు కూడా సాయి రెడ్డి ఆయన్ని పల్లెత్తు మాట అనలేదు.రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించి, రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన సాయిరెడ్డి లోటస్‌పాండ్‌లోని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఇంటికి వెళ్లడం, దాదాపు 3 గంటల పాటు భేటీ అవ్వడం రాజకీయవర్గాల్లో సంచలనం సృష్టించింది. జగన్, షర్మిలల మధ్య కుటుంబ, రాజకీయ విజయసాయి ప్రకటించడంపైనా ఆమె అభ్యంతరం తెలిపారు.అలాంటి షర్మిలతో భేటీ సందర్భంగా విజయసాయి ఏం మాట్లాడి ఉంటారా అన్న ఉత్కంఠ కొనసాగుతున్న సమయంలో షర్మిలే ఆ సస్పెన్స్‌కు తెర దించారు .. విశ్వసనీయత గురించి మాట్లాడిన జగన్‌కు సాయిరెడ్డి కౌంటర్ ఇచ్చిన తర్వాత షర్మిల మీడియా ముందుకొచ్చి ఆయనతో భేటీ సందర్భంగా చర్చకు వచ్చిన అంశాలను ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల వెల్లడించారు. ఈ సందర్భంగా జగన్‌పై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా ఫోకస్ అయిన విజయసాయి.. వాస్తవానికి జగన్‌తో ఎన్నో ఇబ్బందులు పడ్డారంట.క్యారెక్టర్ అంటే ఏంటో జగన్ మరిచిపోయారని.. అలాంటి జగన్ క్యారెక్టర్ గురించి పెద్ద పెద్ద డైలాగులు చెబుతున్నారని షర్మిల యద్దేవా చేశారు.. వైఎస్ కోరికకు భిన్నంగా అబద్ధం చెప్పాలని విజయసాయిపై ఒత్తిడి తెచ్చినప్పుడు జగన్ క్యారెక్టర్ అర్థమైందని దెప్పిపొడిచారు. సొంత మేనకోడలు, మేనల్లుడు ఆస్తులు కాజేయాలని జగన్ ఎన్నో కుట్రలు చేస్తున్నారని? తన పిల్లలకు ముఖం చూపించే ధైర్యం జగన్‌కి ఉందా అని ప్రశ్నించారు.అధికారంలో ఉన్నంత కాలం జగన్ అపాయింట్‌మెంట్ దొరకడమే గగనంగా ఉండేది. మంత్రులు, ఎమ్మెల్యేలనే తన ప్యాలెస్ బయట నిలబెట్టేసిన ఆయన.. పరదాల మాటున పనిపాలన సాగించి.. కార్యకర్తలను ఎప్పుడూ పట్టించుకో లేదు.అలా రాచరిక పాలన సాగించిన జగన్ ఓటమి తర్వాత ఇంత కాలానికి వాస్తవ లోకంలోకి వస్తున్నారు. పార్టీ నుంచి పెరిగిపోతున్న వలసలతో బెంబేలెత్తిపోతూ.. వారికి నేనున్నానని భరోసా ఇచ్చేప్రయత్నం చేస్తున్నారు. దానిపై షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జగన్, షర్మిల లెక్కలు ఎలా ఉన్నా.. ప్రస్తుతం విజయసాయిరెడ్డి ఎపిసోడ్ పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. జగన్ లెక్కలు, బొక్కలు అన్నీ తెలిసిన విజయసాయిరెడ్డి ట్వీట్‌తో జగన్‌కు కౌంటర్ ఇచ్చినప్పుడే అందరూ ఆశ్చర్యపోవాల్సి వచ్చింది. అంతకు ముందే ఆయన షర్మిల నివాసానికి వెళ్లి జగన్ నిర్వాకాలపై ఓపెన్ అయ్యారని తెలిసి ఇప్పుడు వైసీపీ వర్గాలు ఉలిక్కిపడుతున్నాయి. సాయిరెడ్డి రాజీనామా తర్వాత ఒకటొకటిగా వెలుగు చూస్తున్న ఉదంతాలతో ఆయన ఎప్పటి నుంచో జగన్‌పై అసంతృప్తితో ఉన్నారని స్పష్టమవుతుంది. ఇక జగన్‌తో అమీతుమీ తేల్చుకోవడానికి ఆడిటర్ రెడీ అయ్యారన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రి కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ సాయి రవిశంకర్ అన్నారు. బుధవారం ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రిలో సడన్ కార్డియాక్ అరెస్టులపై హృద్రోగులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన దేశంలో ప్రతి ఏటా దాదాపు 7 లక్షల మరణాలు సడన్ కార్డియాక్ అరెస్ట్ కారణంగా సంభవిస్తున్నాయన్నారు. ఇటీవలే మధ్యప్రదేశ్‌లో చోటు చేసుకున్న ఓ కుటుంబం కార్డియాక్ అరెస్టుల అంశాన్ని సదస్సులో ఉదహరించారు. అక్కడ ఓ శుభకార్యంలో పాల్గొన్న 23 ఏళ్ల యువతి డాన్స్ చేస్తూ ఒక్కసారిగా కుప్ప కూలింది. యువతితోపాటు అక్కడే డాన్స్ చేస్తున్న వారిలో వైద్యులు కూడా ఉండడంతో వెంటనే వారు స్పందించి ఆ యువతీకి సిపిఆర్ విధానం ద్వారా కృత్రిమ శ్వాసను అందించేందుకు ప్రయత్నించారు. అయినా ఫలితం లేకపోయింది. ఆ సందర్భంగా యువతి కుటుంబ చరిత్రను పరిశీలించగా తన సోదరుడు 12 ఏళ్ల వయసులో ఇదే తరహాలో సడన్ కార్డియాక్ అరెస్టుకు గురై కుప్పకూలిన విషయాన్ని సదస్సులో డాక్టర్ సాయి రవిశంకర్ ప్రధానంగా ప్రస్తావించారు. ఇలా ఒకే కుటుంబానికి చెందిన (రక్త సంబంధీకులు) వారు సడన్ కార్డియాక్ అరెస్టులకు గురైన కుటుంబ చరిత్ర ఉంటే, ఆ కుటుంబ సభ్యులు తప్పనిసరిగా గుండె వైద్య పరీక్షలు చేయించుకోవడం మంచిదని, ఈ తరహాలో గుండె సమస్యలు ఎదుర్కొంటున్న వారిలో ఎక్కువగా కనిపిస్తున్న సమస్య హైపర్ట్రోఫిక్ అబ్స్ ట్రక్టివ్ కార్డియో మయోపతి (హెచ్ ఓ సి ఎం) అని తెలిపారు. ఈ తరహా గుండె ఇబ్బందులు ఉన్నవారు కఠినమైన వ్యాయామాలు, డ్యాన్సులు, ఫుట్ బాల్ వంటి క్రీడలకు దూరంగా ఉండాలని, శారీరక శ్రమలు ఎక్కువగా ఉండే ఏ పనులు వీరు చేయకూడదని, ముఖ్యంగా గుండె సమస్యల కుటుంబ చరిత్ర ఉన్నవారు క్రమం తప్పకుండా ప్రతి ఏటా గుండె వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల సడన్ కార్డియాక్ అరెస్టులను చాలావరకు తప్పించే వీలుందన్నారు.కొన్ని సందర్భాల్లో గుండె సమస్యల కుటుంబ చరిత్ర లేకపోయినా మధుమేహం, అధిక రక్తపోటు, పొగత్రాగడం, మద్యం, అధిక కొలెస్ట్రాల్ వంటి సమస్యలతో కూడా సడన్ కార్డియాక్ అరెస్టులు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఈ తరహా హఠాన్మరణాలను తప్పించుకునే అవకాశం మన చేతుల్లోనే ఉందని, క్రమం తప్పకుండా గుండె వైద్య పరీక్షలు, మెరుగైన జీవనశైలితో చాలావరకు ఈ ప్రమాదాలను తప్పించే వీలుందన్నారు.

## ఎన్‌టిఆర్ జిల్లాలోనూ బర్డ్ ఫ్లూ కలకలం
### కలెక్టర్ ఆదేశాలు



ఫ్లూ కలవరపెడుతోంది. ఇప్పుడు ఎన్‌టిఆర్ జిల్లాలో కూడా బర్డ్ ఫ్లూ కలకలం రేగింది. అటు తెలంగాణలో కూడా నిజామాబాద్ పరిసర ప్రాంతాల్లో బర్డ్ ఫ్లూ , కొక్కెర వైరస్ కోళ్ల పరిశ్రమను ఓ కుదుపు కుదుపుతోంది. ఎపిలోని ఎన్టీఆర్ జిల్లా తిరువూరులోని అనుమలంకలో ఇప్పటికే 13 వేలకు పైగా కోళ్లు మృతి చెందటంతో కలెక్టర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా కోళ్ల ఫారాల్లో తనిఖీలకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా.. జిల్లా వ్యాప్తంగా పౌల్ట్రీ ఫామ్‌లలో తనిఖీలు నిర్వహించి బర్డ్ ఫ్లూ పరిస్థితులను అంచనా వేయాలని స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా మరోవైపు. చికెన్, గుడ్లు తినటంపై ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావొద్దని పశుసంవర్ధక అధికారులు చెబుతున్నారు. 100 డిగ్రీల వేడిలో చికెన్, గుడ్లు ఉడకబెట్టి తినవచ్చని సూచించారు. అనుమలంక గ్రామంలో మాత్రమే ఈ విధంగా కోళ్లు మృతి చెందిన ట్టు గుర్తించారు. అయితే, జిల్లాలో ఉన్న మొత్తం 116 కోళ్ల ఫారాల్లో పరిశీలన చేపట్టాని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. దీని కోసం 17 ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బృందాలతో సోదాలు నిర్వహిస్తున్నారు.

## స్వల్పంగా దిగొచ్చిన బంగారం ధరలు

న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12: గత కొద్ది రోజులుగా పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు బుధవారం ఊరట కలిగించాయి. 24 క్యారెట్ల 10 గ్రాముల తులం బంగారం ధర రూ.710 లు తగ్గి 86వేల 670 ల వద్ద ట్రేడ్ అవుతోంది.అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.700 లు తగ్గి 79వేల 400 లకు చేరింది. ఫిబ్రవరి ప్రారంభం నుంచి బంగారం ధరలు పెరుగుతూ వస్తున్నాయి. ప్రారంభంలో 84 వేల 490 లున్న బంగారం ధర.. 12రోజుల్లో రూ. 2వేలకు పైగా పెరిగింది. ఇదే కంటిన్యూ అయితే మే నాటికి బంగారం ధరలు లక్షకు చేరుకునే అవకాశం ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో మార్పులను బట్టి బంగారం ధరలు హెచ్చు తగ్గులకు లోను కావచ్చు. బంగారం ధరలు ప్రపంచ మార్కెట్లో బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి రేట్లు,కేంద్రం విధించే దిగుమతి సుంకాలు, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తాయి.

# జీవుల పుట్టుకను వివరించిన డార్వినిజం



అనంతమైన ఈ విశ్వంలో జీవుల ఆవిర్భావం ఒక అంతుచిక్కని ప్రశ్నగా మిగిలింది. ఆ సమయంలో అనేక మంది శాస్త్రవేత్తలు పలు రకాల ఆలోచనలను వెలిబుచ్చారు. కానీ అవి శాస్త్రీయతకు నిలబడలేక పోయాయి. ఈ క్రమంలోనే జీవుల పుట్టుకపై పెద్దఎత్తున చర్చకు దారితీసిన గొప్ప సిద్ధాంతం చార్లెస్ డార్విన్ జీవపరిణామం. ఇది జీవుల పుట్టుక, పూర్వోత్తరాలను ఛేదించడంలో అగ్రభాగాన నిలబడింది. భూమిపై జీవజాల పరిణామ క్రమం ఏ విధంగా జరిగిందనే విషయం మీద పరిశోధనలు చేసి, జీవపరిణామ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. విజ్ఞాన శాస్త్రంలో దీన్ని ఒక మౌలికమైన భావనగా భావిస్తారు. చార్లెస్ రాబర్ట్ డార్విన్ ఇంగ్లాండ్‌కు చెందిన ఒక గొప్ప పకృతివాదిగా పేరుపొందాడు. ఆయన 1809 ఫిబ్రవరి 12న ఇంగ్లాండులో జన్మించాడు. ఈ రోజున ప్రతి ఏటా ప్రపంచవ్యాప్తంగా డార్విన్ డే జరుపుకుంటారు. పారిశ్రామిక విప్లవ కాలంలో చార్లెస్ డార్విన్ కన్నా ముందు జీవశాస్త్రంలో అనేక నూతన ఆవిష్కరణలు జరిగి నాయి. అయినప్పటికి జీవుల పుట్టుక, పరిణామంపై సమగ్రమైన వివరణ ఇవ్వడంలో సఫలం కాలేకపోయారు. తదుపరి వచ్చిన చార్లెస్ డార్విన్ మనిషి కోతి నుంచి వచ్చాడని, మనిషిని దేవుడు సృష్టించలేదనే అంశాన్ని తెర మీదికి తెచ్చాడు. ఇది శాస్త్ర ప్రపంచంలో తీవ్రమైన వాదోపవాదాలకు దారితీసింది. సామాజికంగా, మతప రంగా విపరీతమైన వివాదానికి కూడా దారితీసిందని చెప్పవచ్చు. జీవ పరిణామం: డార్విన్ సిద్ధాంతం అనేక పరిశోధన, అధ్యయనాలతో రూపుదిద్దుకున్నది. ఊహాత్మక సిద్ధాంతం కాదు. డార్విన్ ప్రకృతి పరిశీలన నిమిత్తం బీగల్ అనే నౌకలో ప్రపంచ యాత్ర చేసి జీవుల భిన్న లక్షణాలపై సమగ్రమైన వివరణ ఇచ్చాడు. ఈ భూమి మీద మానవునితో సహా ఇప్పుడున్న జీవజాతులు యథాతథంగా సృష్టించబడ్డాయన్న వాదనను సవాలు చేశాడు. దీనికి తన జీవ పరిణామ సిద్ధాంతం ఆధారంగా పరిష్కారం చూపాడు. అయితే ఆ నాడు జీవ పరిణామ సిద్ధాంతాన్ని సాంప్రదాయవాదులు తిరస్కరించారు. కానీ డార్విన్ పరిణామ క్రమంలో జీవులు ఆవిర్భవించాయని 'జాతుల ఆవిర్భావం' అనే గ్రంథంలో చెప్పాడు. 1859 నవంబర్ 24న 'జాతుల పుట్టుక' (ది ఆరిజిన్ ఆఫ్ ది స్పీసిస్) అనే గ్రంథాన్ని వెలువరించి సంచలనం సృష్టించాడు. ఇది ప్రపంచంలోకెల్లా అత్యంత ప్రభావవంతమైన పుస్తకంగా గుర్తింపు పొందింది. జీవ పరిణామానికి ప్రకృతి వరణం కారణమని తిరుగులేని విధంగా నిరూపించాడు డార్విన్. జీవులలో భిన్నత్వం ఉంటుందని, ఒక తల్లికి పుట్టిన బిడ్డల్లో కూడా భిన్నత్వం ఉంటుందని పేర్కొన్నాడు. సృష్టిలోని పర్యావరణ పరిస్థితులకు అనుకూలమైన లక్షణాలున్న జీవులు బతుకుతాయి. ఆ లక్షణాలను తమ సంతతికి కూడా ఇస్తాయని తన "ప్రకృతి వరణం" అనే సిద్ధాంతంలో పేర్కొన్నాడు. అంటే మనుగడ కోసం జరిగే పోరాటంలో ప్రకృతిని తట్టుకోగల జీవులు బతుకుతాయాని, మిగిలినవన్నీ నశిస్తాయనే సూత్రాన్ని ఆయన చెప్పాడు. డార్వినిజం ప్రాధాన్యత: నాటి మత గ్రంథాలు, సాంప్రదాయవాదులు చార్లెస్ డార్విన్ వాదనను ఎంతగా వ్యతిరేకించినప్పటికీ%ో%జీవుల గురించి అవగాహన చేసుకోవడానికి ఆయన "పరిణామ వాదం" ఎంతగానో దోహదపడింది. మరోవైపు అనేక మంది యువకులు జీవ శాస్త్రం పట్ల ఆసక్తి పెంచుకొని ఆ దిశలో పరిశోధనలు ప్రారంభించడానికి డార్విన్ "నేచురల్ సెలెక్షన్" గ్రంథం స్ఫూర్తినిచ్చింది. అదే విధంగా ఆధునిక జీవ శాస్త్రంలో డార్వినిజం%ో% జీవుల పుట్టుక, పరిణామంపై ప్రజల్లో ఉన్న మూఢనమ్మకాలను ఛేదించడంలో కీలక పాత్ర పోషిస్తూ శాస్త్రీయ ఆలోచనలకు పునాది వేసింది. కానీ భారతదేశంలో కొంత కాలంగా సూడో సైన్స్ మేధావి వర్గం, పాలకవర్గం పలు వేదికల మీద%ో% భారతీయ శాస్త్ర విజ్ఞానంతో పాటు ప్రపంచ శాస్త్ర విజ్ఞానానికి వక్రభాష్యం పలకడం మొదలు పెట్టింది. గతంలో జరిగిన జలంధర్ సైన్స్ కాంగ్రెస్‌లో ఓ ప్రముఖ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ చార్లెస్ డార్విన్ సిద్ధాంతాన్ని మన పురాణాల్లోని "మత్స్యావతారం"గా పేర్కొన్నారు! నాలుగేళ్ల క్రితం కేంద్ర మానవ వనరుల శాఖ సహాయ మంత్రిగా వున్న సత్యపాల్ సింగ్ అయితే ఏకంగా డార్విన్ సిద్ధాంతం తప్పని, దాన్ని సైన్స్ పాఠ్య పుస్తకాల నుంచి తొలగించాలని వాచాలత్వాన్ని ప్రదర్శించారు. ఇలాంటి అసత్య, సూడో సైన్స్ వాదనలు ప్రపంచ శాస్త్ర వారసత్వాన్ని అపహాస్యం చేయడం మినహా మరొకటి కాదు. ఇటువంటివి విన్నప్పుడే మన శాస్త్ర ప్రగతి ఎటు పోతున్నదనే సందేహం కలుగుతుంది. మరోవైపు నూతన విద్యా విధానానికి అనుగుణంగా కేంద్ర విద్యాశాఖ పాఠ్యాంశాల తొలగింపు ప్రారంభించింది. మొన్న ఎన్‌సిఇఆర్‌టి పదవ తరగతి సిలబస్ నుంచి డార్విన్ జీవపరిణామాల క్రమం, పునరుత్పత్తి పాఠ్యాంశాలను తొలగించడం వివాదంగా మారింది. ఇందుకు అభ్యంతరం తెలుపుతూ 1800 మందికి పైగా శాస్త్రవేత్తలు, సైన్స్ అధ్యాపకులు, మేధావులు ప్రభుత్వానికి బహిరంగ లేఖలు రాశారు. శాస్త్రీయ దృక్పథాన్ని అలవరచుకోవడానికి డార్విన్ సిద్ధాంతం సెకండరీ స్థాయి పుస్తకాల్లో ఉంచాలని శాస్త్రవేత్తలు కోరారు. డార్విన్ పరిణామ క్రమాన్ని తొలగిస్తే భావి మస్తిష్కాలకు జీవుల పుట్టుక, ఆవిర్భావం గురించి ఏం చెప్పాలనేది ఇప్పుడు ప్రధానమైన ప్రశ్న. దీనికి సైతం దైవత్వాన్ని ముడి పెడతారేమోనని అనుమానం పలువురిలో రేకెత్తుతున్నది. ప్రకృతికి, జీవులకు మధ్య ఉన్న అవినాభావ సంబంధాన్ని శాస్త్రీయంగా, సైద్ధాంతికంగా నిరూపించి%ో% మానవ సమాజానికి అనువర్తనం చేసిన గొప్ప శాస్త్రవేత్త చార్లెస్ డార్విన్. జీవ పరిణామ సిద్ధాంతాన్ని విద్యార్థుల పాఠ్యాంశంలో భాగం చేసి విస్తృత ప్రాచుర్యం కల్పించాలి. నేటి సాంకేతిక యుగంలో సూడో సైన్స్ వాదనల నుంచి భారత్ బయటపడాలి. శాస్త్ర ప్రగతిని, సైంటిస్టుల సేవలను గుర్తించి, భావి తరాలకు అందించాలి. ప్రశ్నించే తత్వంతో కూడిన పౌర సమాజానికి పునాది వేయాలి. అప్పుడే భారతదేశం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతుంది.

## అయోధ్య ప్రధాన పూజారి కన్నుమూత

**ఆచార్య సత్యేంద్ర కుమార్ దాస్ మృతి చెందినట్లు ధృవీకరణ**

అయోధ్య, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12: :అయోధ్యలోని శ్రీ రామ జన్మభూమి ఆలయ ప్రధాన పూజారి, అయోధ్య ధామ్ ఆచార్య సత్యేంద్ర కుమార్ దాస్ మహారాజ్ బుధవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. 83 ఏళ్ల వయసున్న పూజారి.. ఫిబ్రవరి 3న బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి లక్నో సంజయ్ గాంధీ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో చేరారు. తొమ్మిది రోజులుగా చికిత్స పొందుతున్న ... ఆయన ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచినట్లు డాక్టర్లు ప్రకటించారు. ఆచార్య సత్యేంద్ర దాస్ ఈ నెల ప్రారంభంలో బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ఆయన మృతికి సంతాపం తెలిపారు. ఆయనను ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి సంతాపం తెలిపారు. బాబ్రీ మసీదు కూల్చివేసిన సమయంలోనూ రామమందిరానికి పూజారిగా ఉన్నారు. బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సమయంలోనూ సత్యేంద్రదాస్ కీలక పాత్ర వహించారు. అయోధ్య రామాలయం ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ 20 ఏళ్ల వయస్సులోనే ఆధ్యాత్మిక మార్గాన్ని ఎంచుకున్నారు. సత్యేంద్ర దాస్ 34 సంవత్సరాలుగా శ్రీరామ జన్మభూమిలో ప్రధాన పూజారిగా పనిచే స్తున్నారు. ఆయన 1945 మే 20న ఉత్తరప్రదేశ్‌లోని సంత్ కబీర్ నగర్ జిల్లాలో జన్మించారు. సత్యేంద్ర దాస్ తన గురువు అభిరామ్ దాస్ జీ ప్రభావంతో 1958లో అంటే 13 ఏళ్ల వయస్సులో సన్యాసం స్వీకరించారు. అప్పటి నుంచీ ఆయన తన ఇంటిని వదిలి ఆశ్రమంలో నివసించారు. నిర్వాణి అఖాడకు చెందిన దాస్, అయోధ్యలో అందుబాటులో ఉండే సాధువులలో ఒకరు. అయోధ్యతో పాటు, రామాలయంలో జరుగుతున్న పరిణామాలపై... దేశవ్యాప్తంగా అనేక మంది మీడియా వ్యక్తులకు అందుబాటులో ఉండే వారు. రామమందిర ఉద్యమం, ముందుకు సాగే మార్గంపై మీడియా అడిగిన అన్ని ప్రశ్నలకు దాస్ చాలా ఓపికగా సమాధానాలిచ్చేవారు. కూల్చివేత తర్వాత కూడా, దాస్ ప్రధాన పూజారిగా కొనసాగారు. రామ్ లల్లా విగ్రహానికి తాత్కాలికంగా ప్రతిష్టించినప్పుడు పూజలు చేశారు.

ప్రపంచవ్యాప్తంగా చిన్న పిల్లల్లో దృష్టిలోపం సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్లు గుర్తించారు. చిన్నారుల్లో హ్రస్వ దృష్టి, దగ్గర చూపు సమస్యలు ఎక్కువగా నమోదు అవుతున్నట్లు ఓ స్టడీలో తేల్చారు. బ్రిటీష్ జర్నల్ ఆఫ్ ఆప్థమాలజీ దీనిపై రిపోర్టును పబ్లిష్ చేసింది. సుమారు ఆరు ఖండాలకు చెందిన 50 దేశాల్లోని 50 లక్షల మంది చిన్నారులను అధ్యయనం చేసిన తర్వాత ఈ రిపోర్టును రిలీజ్ చేశారు. 2050 నాటికి ప్రపంచవ్యా ప్తంగా మయోపియా కంటి సమస్యలు లక్షలాది మంది చిన్నారుల్లో నమోదు కానున్నట్లు రిపోర్టులో తెలిపారు. కరోనా వల్ల లాక్‌డౌన్ విధించిన సమయంలో.. ఇంట్లోనే ఉన్న పిల్లలు ఎక్కువ శాతం స్క్రీన్ టైంను పెంచేశారని, దీనికి తోడు ఆరుబయట ఆడే సమయాన్ని తగ్గించారని, దీని వల్ల కంటి సమస్యలు అధికమైనట్లు

సమస్యలు.. 1990 నుంచి 2023 వరకు మూడు రెట్లు అధికమైనట్లు స్టడీలో తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు 36 శాతం పిల్లల్లో ఈ సమస్యలు వస్తున్నట్లు గుర్తించారు.

కరోనా మహమ్మారి తర్వాత ఇది మరింత పెరిగినట్లు అంచనా వేశారు. ప్రైమరీ స్కూల్ దశలో మయోపియా సమస్యలు మొదలవు తాయని, 20 ఏళ్ల వరకు కంటి సమస్యలు వస్తాయి. 2050 నాటికి ప్రపంచంలోని టీనేజర్లలో సగం మందికి మయోపియా వ్యాధి బారినపడుతారని రిపోర్టులో తెలిపారు. మయోపియా సమస్య నుంచి బయటపడాలంటే, ప్రతి రోజు పిల్లలు కనీసం రెండు గంటల పాటు బయట గడపాలని, ఏడు నుంచి 9 ఏళ్ల మధ్య వయసున్న పిల్లలకు ఇది చాలా ముఖ్యమని నిపుణులు సూచించారు.

సహాయంతో:డిఎం కార్డియాలజిస్ట్ (హృదయ సంబంధిత చికిత్స) జనరల్ మెడిసిన్ (సాధారణ ఆరోగ్య సమస్యలు) ఆర్థోపెడిషియన్ (ఎముకలు కీళ్ల సమస్యలు)ఆప్తామాలజిస్ట్ (ఉచిత కంటి శస్త్రచికిత్సలి)డెంటల్ సర్జన్ (పళ్లు నోటి సంబంధిత చికిత్స)ఎండి పీడియాట్రీషియన్ (శిశువుల పిల్లల ఆరోగ్య సేవలు) గైనకాలజిస్ట్ (మహిళల ఆరోగ్య సేవలు)ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈసీజీ మరియు 2 డి ఈకోఉచిత షుగర్ టెస్ట్ (ఫాస్టింగ్ పోస్ట్ లంచ్)ఉచిత మెడిసిన్స్ పంపిణీఉచిత కంటి శస్త్రచికిత్స మరియు ఉచిత ప్రయాణ సౌకర్యం ముందస్తు నమోదు చేసుకోవాలని కోరారు.నమోదు వివరాల కోసం ఉచిత రిజిస్ట్రేషన్ కోసం 9849607860 కాల్ చేసి సంప్రదించాలని



కోరారు.ప్రముఖ వైద్యులను సంప్రదించండి, ముఖ్య పరీక్షలు చేయించుకోండి, కంటి శస్త్రచికిత్స పొందాలని అన్నారు. మరియు అవసరమైన మందులు పొందండిఅన్నీ ఉచితంగా ఏర్పాటుచేశమని జాతీయ కార్మిక నేత క్వాజీ ముహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ కౌన్సిలర్ -జే హెచ్ ఐ-వైస్ ప్రెసిడెంట్ -జమాత్ ఇ ఇస్లామీ హింద్ ఆరోగ్యం మన సంపద %-% దాన్ని కాపాడుకుందాం అని అన్ని వర్గాలను ప్రజలను కోరినారు .

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో వలంటీర్లు

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12: ఏపీలో ఈ నెల 27న రెండు గ్రాడ్యుయేట్, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల సందర్భంగా కూటమికి పెద్ద షాకిచ్చేందుకు రెడీ అయ్యారు వారు. వైసీపీ వేసిన ప్లాన్ లో భాగమో ఏమో కానీ, ఏకంగా నామినేషన్లు వేసి తమ సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. వారే వాలంటీర్లు.. తమను కూటమి మోసం చేసిందని, అందుకే తమ వాణి వినిపించేందుకు ఈ మార్గం ఎంచుకున్నట్లు వారు అంటున్నారు. ఇంతకు ఇది వైసీపీ ప్లానా.. వాలంటీర్ల రివేంజా అనే రీతిలో ఉందని ప్రచారం సాగుతోంది.గత ప్రభుత్వ హయాంలో అంతా తానై నడిపించారు వాలంటీర్లు. అయితే వీరి నియామకం విషయంలో పలు మార్లు వైసీపీ నేతలే.. తమ కార్యకర్తలకే వాలంటీర్ పోస్టులు ఇవ్వాలని బహిరంగంగానే వ్యాఖ్యానించారు. ఇప్పుడు ప్రభుత్వం మారింది. అదే ఇప్పుడు వారికి తలనొప్పులు తెచ్చిపెట్టిందని టాక్. కూటమి అధికారంలోకి రాకముందు.. కూటమి నేతలు బహిరంగ సభల్లో వాలంటీర్లకు రూ. 10 వేలు వేతనం అందిస్తామని హామీ ఇచ్చారు. అధికారం వచ్చింది.. కానీ వాలంటీర్ల వ్యవస్థకు చట్టబద్ధత గత ప్రభుత్వం కల్పించలేదని, అందుకే వారిని కొనసాగించలేమని ప్రభుత్వం తెగేసి చెప్పింది.ఈ తరుణంలో వాలంటీర్లు రోడ్డెక్కారు. నిరసనలు తెలిపి తమకిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వం మాత్రం వాలంటీర్లు పంచే పింఛన్ లను ప్రతి నెలా సచివాలయ సిబ్బంది చేత పంపిణీ ఏ ఆటంకం లేకుండా సాగిస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడ గత ప్రభుత్వం వాలంటీర్లకు అన్యాయం చేసిందని, వారు ప్రభుత్వంలో భాగస్వామ్యం కాలేదంటూ తెగేసి చెప్పారు. ఇది ఇలా ఉంటే మన పార్టీ కార్యకర్తలే వాలంటీర్లుగా ఉండాలని వైసీపీ నేతలు చేసిన మాటలే ఇప్పుడు వాలంటీర్లకు ఉద్యోగాలు లేకుండా చేశాయని రాజకీయ విశ్లేషకుల అంచనా.ఇది ఇలా ఉంటే ఎన్నికల సమయంలో కొందరు వాలంటీర్లు, వైసీపీకి మద్దతుగా నిలిచేందుకు రాజీనామా చేశారు. ఆ రాజీనామాలు కూడ అప్పట్లో ఆమోదించబడ్డాయి. ఏదిఏమైనా తమకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని వాలంటీర్లు మాత్రం పట్టుబడుతున్నారు, ఇలాంటి సమయంలో ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు వచ్చాయి. వైసీపీ మాత్రం పోటీలో నిలుస్తుందా లేదా అన్నది ఇంకా క్లారిటీ లేదు. అయితే కూటమికి వాలంటీర్లు మాత్రం బిగ్ షాక్ ఇచ్చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా ? గుంటూరు జిల్లాల లో వాలంటీర్లు నామినేషన్ దాఖలు చేశారు.విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన మమత మాట్లాడుతూ.. వాలంటీర్లకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కిందని, అందుకే చట్టసభల్లో వాలంటీర్ల వాణి వినిపించేందుకు నామినేషన్ వేసినట్లు చెప్పారు. తనను గెలిపిస్తే వాలంటీర్ల సమస్యలపై శాసనమండలిలో పోరాటం చేస్తానంటూ ప్రకటించారు. అలాగే ఉభయ గోదావరి జిల్లాలలో శివ గణేష్ నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం మీద ఇదంతా వైసీపీ వేసిన ప్లాన్ గా కొందరు కూటమి నేతలు విమర్శిస్తుండగా, మరికొందరు వాలంటీర్లు చేస్తున్న పోరాటానికి సూపర్ రివేంజ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# జోరుగా సమ్మక్క సారలమ్మ ముక్కులు

## పెంచికలపేట, గుండారం గ్రామాల్లో మినీ సమ్మక సాలమ్మ జాతర



కమాన్‌పూర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12: కమాన్‌పూర్ మండలంలోని పెంచికలపేట గ్రామంలో గూండారం గ్రామాల్లో మినీ సమ్మక్క సాలమ్మ జాతరలో కొనసాగుతున్నాయి. అలాగే కమాన్ పూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో బుధవారం శ్రీ సమ్మక్క సారలమ్మ మొక్కులు జోరుగా కొనసాగుతున్నాయి. ఆయా అమ్మవార్ల గద్దల వద్ద ప్రజలు భారీ ఎత్తున మొక్కులు చెల్లించుకుంటున్నారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మేడారంలో జాతర నిర్వహిస్తారు. దీనిలో భాగంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి లో శ్రీ సమ్మక్క సాలమ్మ మినీ జాతర నిర్వహించుకోవడం మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. దీనిలో భాగంగా గ్రామాల్లో ప్రజలు సమ్మక్క సారలమ్మలకు మొక్కుకొని కోళ్లను సమ్మక్క సారలమ్మ దేవుళ్ళకు మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుంది. దీంతో గ్రామాల్లో ఎటు చూసినా మేకలు కోళ్లతో మొక్కులు ముక్కి వనదేవతలను మొక్కులు తీర్చుకోవడం జరుగుతుంది. పెంచికలపేట మరియు గుండారం గ్రామాల్లో మినీ సమ్మక్క సారలమ్మ జాతరలను నిర్వహించడం జరుగుతోంది. దీంతో గద్దెల వద్ద ప్రజలు మొక్కులు చెల్లించుకొనుచున్నారు. అలాగే గ్రామాల్లో ప్రతి ఇంటి నుండి చికెన్ మటన్ వాసనలు గుమగుమలాడుతున్నాయి. బాగా ఆయా గ్రామాల్లో నిర్వాహకులు ఏర్పాట్లను చేశారు.



# విద్యార్థుల్లో కళా నైపుణ్యాన్ని ప్రోత్సహించాలి

## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి12: విద్యార్థులు దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని ఉపాధ్యాయుల గుర్తించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. నగరంలోని అంబేద్కర్ స్టేడియంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన హస్తకళ మేళ, సైన్స్ ఎగ్జిబిషన్ ను కలెక్టర్ బుధవారం సందర్శించారు.

కస్తూరిబా బాలికల పాఠశాల, వివిధ ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల విద్యార్థులు తయారుచేసిన వివిధ కళాకృతులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు అందమైన వస్తువులను స్వతహాగా తయారు చేస్తున్నారని, ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ మేళాను సందర్శించాలని సూచించారు. విద్యార్థుల్లో ఎంతో కళా నైపుణ్యం బాగుందని, దాన్ని వెలికి తీయాలని అన్నారు. ప్రజలు ఈ మేళాను సందర్శించి అందమైన ఆకట్టుకునే కళాకృతులను కొనుగోలు చేయవచ్చని సూచించారు. ఈ మేళాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి పాల్గొన్నారు.

# ఉద్యమబాటకు దారులేసిన వర్గీకరణం



తెలంగాణాలో ఉద్యమాల ద్వారానే ప్రజలు తమ హక్కులను సాధించుకోగలరని మరోసారి రుజువైంది. ఎన్నో ఉద్యమాల తో సాధించుకున్నా ఎస్సీ వర్గీకరణ మరిన్ని ప్రజాస్వామ్య ఉద్యమాలకు తొవ్వ చూపింది. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ తంతు అధికార కాంగ్రెస్ పార్టీ, దేశంలో ఎన్డీఏ భాగస్వా మ్య పక్షాల కోర్టులోకి సమస్యను విసిరింది. ఉప కులాల వారీగా ఉపాధి ఉద్యోగ అవకాశాల్లో తమ న్యాయమైన వాటా ఫలాలు అందుకునేందుకు రంగం సిద్ధమవుతోంది. “వేయి గొంతులు, లక్షడప్పు లు” చలో హైదరాబాద్ పిలుపు వాయిదా పడింది. ఇది తెలంగాణ ప్రభుత్వానికి కొం దంత ఊరట లభించింది. మాదిగ మేధా వుల ఫోరం కూడా మాలలను తమ అన్న లు అనడం ప్రారంభమైంది. కారంచేడు, చుండూరు ఘటనలో వలె అగ్రవర్ణాల దాడులకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని గుర్తు చేసుకున్నది. సమస్య తాత్కాలికంగా ముగిసినట్లు కనిపించినా సెగ మాత్రం చల్లారలేదు. అయితే వర్గీకరణలో మాదిగలు ఇంకొంత వాటా పెరగాల్సి ఉందని చెబుతుండగా మిగతా ఉపకులాలకు చెందిన బుడగ జంగాలు, నేతకాని వంటివారు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. ఇందుకు ప్రధాన కారణం ఒకటి, రెండు, మూడు గ్రూపులలో విభజన సరిగా చేయకపోవడం. ఈ వర్గీకరణతో ఉపాధి, ఉద్యోగ అవకాశాల విషయంలో నష్టం జరుగుతుందని ఆగ్రహంతో ఉన్నారు.

తెలంగాణలో వర్గీకరణ ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబుకు, కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి సవాల్ విసిరిందనడంలో ఎలాంటి సందేహం అవసరం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వర్గీకరణ చేసి ఫలాలు అందించిన ఘనత గతంలో చంద్రబాబుకు ఉన్నది. ఇకపోతే పార్లమెంటు ఎన్నికలకు ముందు మందకృష్ణ మాదిగ హైదరాబాదులో భారీ సభ నిర్వహించి ప్రధాని మోడీని ఆహ్వానించి వర్గీకరణపై హామీ పొందారు. మరో అడుగు ముందుకేసి, ఎవరు ఏ పార్టీలో ఉన్న బీజేపీని గెలిపించాలని పిలుపు కూడా ఇచ్చారు. అదే ఇప్పుడు ఎన్డీఏ ప్రభుత్వ మెడకు ఉచ్చులా బిగియనుంది. దేశంలో మెజార్టీ రాష్ట్రాల్లో బీజేపీ, దాని భాగస్వామ్య పక్ష పార్టీలు అధికారంలో ఉండడం వలన దీనిపై నిర్ణయం తీసుకోవాల్సిన తప్పని పరిస్థితి బీజేపీకి వచ్చింది. ఇది ఒక రకంగా మందకృష్ణ నాయకత్వానికి కూడా ఇది పెను సవాల్ వంటిదే. తెలంగాణలో వర్గీకరణ జరిగిన కారణంగా తాత్కాలికంగా వాయిదాపడిన “వేయి గొంతులు ఎక్కడ గానం చేయాలి, లక్ష డప్పులు ఎక్కడ మోగించాలి” అన్న విషయం తేల్చడం అంత తేలికైన పని కాదు. తదుపరి కార్యక్రమం వెంటనే అమరావతికి వేదికగా మారుతుం దా? లేకపోతే ఢిల్లీకి చేరనుందా? వర్గీకరణ సమస్య కేవలం తెలంగాణకే పరిమితం కాదు కాబట్టి ఉద్యమాన్ని కొనసాగించి ముందుకు తీసకుపోవడం అనివార్యం కూడా.

సరైన దామాషాలో వాటా దక్కడం లేదని..: ఇదిలా ఉంటే ఎస్టీలలో ఉప కులాల విభజన సమస్య కూడా తీవ్రం కానుంది. అసలు ఎస్టీలు ఎవరు? అనే విషయంలోనే సమస్య ఉంది. గోండ్లు, కొలాములు, కోయలు, చెం చులు తదితరులు మాత్రమే తెలంగాణలో ఎస్టీలని.. లంబాడాలు ఉత్తర భారతదేశం నుండి వచ్చిన అగ్రవర్ణాల వారని చర్చ జరుగుతుంది. 1976 వరకు ఆదివాసులు మాత్రమే ఎస్టీలుగా ఉండేవారు. ఆ తర్వాతే లంబాడాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. అందుకే ఈవిషయంలో గతంలో కొన్ని ప్రాం తాల్లో వీరి మధ్య ఘర్షణలు కూడా జరిగాయి. అధికారంలో, అవకాశాలు అందిపుచ్చుకోవడంలో లంబాడాలు ముందు ఉన్నారని ప్రచారం జరగడమే దీనికి ప్రధాన కారణం. అయితే లంబాడాలకున్న బలమైన నాయక త్వం మిగతా తెగలలో కనిపించడం లేదు. అంతమాత్రాన మిగిలిన వారిని తక్కువగా అంచనా వేయలేం. ఇక రాజకీయ రిజర్వేషన్లనల్లో బీసీలు కూడా అసంతృప్తిగానే ఉన్నారు. తమకు రాజ్యాధికారంలో సరైన దామాషాలో వాటా దక్కడం లేదని చాలా కా లంగా నినదిస్తూనే, నిలదీస్తూనే ఉన్నారు. కాకపోతే బీసీలలో గౌడ, యాదవ, ముది రాజ్, పద్మశాలీ, మున్నూరు కాపు కులస్తులు ఆర్థికంగా, రాజకీయంగా ముందు వరుసలో ఉన్నారు. కానీ మిగిలిన కులాల వారి స్థితి నామ మాత్రమే. అలాగే అగ్రకుల/ వర్ణాలలో ఉన్న వారంతా ఆర్థికంగా, రాజకీయంగా పూర్తిగా ముందున్నారని చెప్పలేం. క్రిస్టియన్, ముస్లిం మైనారిటీల పరిస్థితి కూడా అంతంత మాత్రమే. అంటే పరిస్థితి అందుకు భిన్నంగా లేదని అర్థం.

ఇంకా చేంతాడన్ని సమస్యలు..: సామాజిక, రాజకీయ రంగంలో వెనుకబాటులో, కులంతో బాటు ధనం కూడా కీలక భూమిక పోషిస్తున్నది పోరాటాల, త్యాగాల, ఉద్యమాల ఘన చరిత్ర తెలంగాణకు ఉన్నది. దున్నే వానిదే భూమి ప్రాతిపదికగా సాగిన సాయుధ రైతంగ పోరాటం, భూస్వాముల కబంధ హస్తలనుండి లక్షలాది ఎకరాలను పేద రైతాంగం స్వాధీనం చేసుకోవడం అందరికీ తెలిసిన వాస్తవం. రజాకార్లను గడగడలాడించి, నిజాంకు చెమటలు పట్టించిన ఘనత మహోత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానిది. ఐదు దశాబ్దాల కాలంలో పలు రూపాలలో నడిచిన ఉద్యమాలతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైం ది. అలుపెరగని ఉద్యమం ద్వారానే వర్గీకరణ సాకారమైంది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ సమస్యలన్నీ పరిష్కారమవుతావని భావించి పోరాడిన/ త్యాగం చేసిన ప్రజలు ప్రస్తుతం తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.. కారణం నిరు ద్యోగ సమస్య, విద్యారంగ సమస్యలు, అసంఘటిత కార్మికుల సమస్యలు అలానే ఉన్నా యి. సింగరేణి ప్రవేటీకరణ, ఓపెన్ కాస్ట్ గను ల సమస్య పరిష్కారం కాలేదు. భారీ జలవనరుల ప్రాజెక్టులు, ఫ్యాక్టరీల ఏర్పాటు కారణం గా ఏర్పడిన నిర్వాసితుల సమస్యలు కొలిక్కి రావడం లేదు. ఆదివాసుల 1/70 చట్టం అమలు, అటవీ హక్కుల చట్టాలు అమలుకు నోచుకోవడం లేదు. పొడుభూముల విషయం తేలడం లేదు. ఇసుక, గ్రానైట్, ల్యాండ్, లిక్క ర్ మాఫియా సమస్యలు తీవ్రంగా వేదిస్తున్నాయి. కౌలు రైతుల సమస్యలు, గిట్టుబాటు ధర సమస్యలు, ఫార్మా కంపెనీల సమస్యలు, కాలుష్య సమస్యలు, కొత్త ఫ్యాక్టరీల కోసం భూములను ఇవ్వడానికి నిరాకరిస్తున్న రైతు ల సమస్యలు, ఉచిత విద్య, వైద్యం అమలు సమస్యలు, అధ్యాపకుల కొరత సమస్య, మౌలిక వసతుల ఏర్పాటు సమస్య పరిషరించాల్సి ఉన్నది. పౌర, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ ఎండమావిగానే కనబడుతున్నది. ఇలా చెప్పుకుంటూ పోతే చేంతాడన్ని సమస్య లు. వివిధ వర్గాల ప్రజల డిమాండ్లు తెలంగాణలో అపరిష్కృతంగా మిగిలే ఉన్నాయి. పో రాటాల పురిటిగడ్డ తెలంగాణ మారోమారు ప్రజాస్వామిక ఉద్యమాలకు, విముక్తి పోరాటాలకు వేదిక / దివిటీగా మారనున్నదా? ఇదే ఇవాళ ప్రధానంగా రాజకీయ విశ్లేషకులలో జరుగుతున్న ప్రధాన చర్చ.

యదార్థవాది తెలుగు దినపత్రిక

గురువారం 13-02- 2025

# ఆ హీరో కోసం భారీ సినిమాను రిజెక్ట్ చేసిన అనన్యపాండే



బాలీవుడ్ బ్యూటీ " అనన్య పాండే " గురించి తెలుగు (ప్రేక్షకులకు కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ బాలీవుడ్ నటుడు చుంకి పాండే కుమార్తెగా చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ బ్యూటీ.. 'స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్ 2' ఫిల్మ్‌తో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఈమె.. తెలుగు లో కూడా ఒక సినిమాలో నటించింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ అంచనాలతో రిలీజ్ అయినప్పటికీ డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. దాంతో తెలుగులో మళ్లీ మరో సినిమాకు ఓకే చెప్పలేదు. రీసెంట్ గానే లైగర్ సినిమాను అనన్య అయిష్టంగానే ఒప్పుకుందని చుంకీ పాండే చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. ఇక ఇప్పుడు బాలీవుడ్ లో అనన్య పాండేకి సంబంధించి ఓ వార్త చక్కర్లు కొడుతోంది. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో అవకాశాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు హీరోయిన్స్. ఇక పలువురు హీరోయిన్లు అయితే కొంతమంది స్టార్ హీరోలు, దర్శకుల సినిమాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు. కానీ కొన్ని సార్లు డేట్స్ అడ్జెస్ట్ అవ్వక ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకుంటారు. ఇప్పుడు అనన్య పాండే డైరెక్టర్ ఇంతియాజ్ అలీ తెరకెక్కిస్తున్న సినిమాలో ఆఫర్ వచ్చిందట. బాలీవుడ్ లో ఇంతియాజ్ అలీ ప్రేమకథలు తెరకెక్కించడంలో మంచి పేరుంది. ఇంతియాజ్ ఓ భారీ బడ్జెట్ సినిమాను ప్లాన్ చేస్తున్నారు. ఆ సినిమాలో హీరోయిన్ గా అనన్యను అనుకున్నారట. అయితే కార్తీక్ ఆర్యన్ సినిమా షూటింగ్ లో ఆమె బిజీగా ఉండటంతో డేట్స్ అడ్జెస్ట్ కాక ఇంతియాజ్ అలీ సినిమాను రిజెక్ట్ చేసిందట.




# సీఐడీతో ఆర్జీవీ గేమ్స్



ఏపీసీఐడీ పోలీసుల విచారణకు ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ డుమ్మా కొట్టారు. ఆయన కమ్మ రాజ్యంలో కడప రెడ్లు అనే సినిమా తీశారు. ఆ సినిమా న్యాయపరమైన చిక్కుల్లో ఇరుక్కోవడంతో ఆయన ఆ సినిమా పేరు మార్చారు. అమ్మ రాజ్యంలో కడప బిడ్డలు అని మార్చారు. అయితే ఈ సినిమా ఆడలేదు. తర్వాత యూట్యూబ్ లో విడుదల చేశారు. అయితే కోర్టు అభ్యంతరం తెలిపిన టైటిల్ ను అలాగే వాడారు. అది తమ మనోభావాలను దెబ్బతీసిందని టీడీపీ యు?త్ వింగ్ కు చెందిన వారు సీఐడీకి ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసిన సీఐడీ పోలీసులు ఇటీవల ఒంగోలు పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరైనప్పుడు నోటీసులు ఇచ్చారు. పదో తేదీన హాజరు కావాలన్నారు. అయితే హాజరు కాలేదు. రామ్ గోపాల్ వర్మ విచిత్రమైన కారణాన్ని పోలీసులకు పంపారు. తాను తీసిన శారీ అనే సినిమా ప్రమోషన్లలో చాలా బిజీగా ఉంటానని చెప్పుకొచ్చారు. అయితే ఆ సినిమా గురించి ఆయన చాలా కాలంగా చెబుతున్నారు. ఎప్పుడు ఎలాంటి ప్రమోషన్లు చేస్తారో కానీ.. ఎనిమిది వారాల తర్వాత మాత్రం అందుబాటులో ఉంటానని చెప్పుకొచ్చారు. నిజానికి ఆర్జీవీ సాక్షి కాదు. తన చాయిస్ ప్రకారం డేట్స్ ఇవ్వడానికి. ఆయన నిందితుడు. పోలీసులు చెప్పినప్పుడు విచారణకు రాకపోతే అరెస్టు చేసే అవకాశాలు ఉంటాయి. పోలీసుల విచారణకు సహకరించక పోతే ఏం జరుగుతుందో ఆయనకు తెలిసేలా చేయడానికి సీఐడీ పోలీసులు సిద్ధంగానే ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. ప్రొసీజర్ ప్రకారం మరోసారి నోటీసులు జారీ చేయనున్నట్లుగా చెబుతున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆయన కూటమి నేతలపై అసభ్య పోస్టులు పెట్టారు. ఎన్నో మాటలన్నారు. అదే సమయంలో తాను తీసిన వ్యూహం, శపథం అనే సినిమాలను ఏపీ ఫైబర్ నెట్ కు అమ్మారు. గట్టిగా రెండు వేల వ్యూస్ రాకపోయినా రూ. రెండు కోట్ల వరకూ వసూలు చేశారు. దీనిపై ఏపీ ఫైబర్ నెట్ ఇప్పటికే ఆయనకు నోటీసులు జారీ చేసింది. తన వద్ద డబ్బు లేదని ఆయన సమాచారం ఇచ్చారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏపీ ఫైబర్ నెట్ ప్రకటించింది. ఇలాంటి సమయంలో విచారణకు సహకరించకుండా ఆర్జీవీ వారాలకు వారాలు గడువు కావాలని కోరుతున్నారు. సోషల్ మీడియా కేసుల్లో మాత్రమే ఆర్జీవీకి ముందస్తు బెయిల్ ఇచ్చారు. దర్యాప్తునకు సహకరించాలని హైకోర్టు ఆదేశించింది. ఇతర కేసుల్లో మాత్రం ఆయనకు ముందస్తు బెయిల్ రాలేదు. ఇటీవల ఓ చెక్ బౌన్స్ కేసులో ఆయనకు ముంబై కోర్టు మూడు నెలల జైలు శిక్ష విధించింది. ఏపీలో రాజకీయాల్లో ఆయన జోక్యం చేసుకోవడం పెను సమస్యగా మారింది. పాత సినిమాలన్నీ వదిలేస్తానని కొత్తగా సిండికేట్ అనే సినిమా తీస్తానని ఆయన అంటున్నారు. ఈ కేసుల వల్ల ఆయన సినిమా తీసే అవకాశాలు కూడా తగ్గిపోయే సూచనలు కనిపిస్తున్నాయి.

# ఈ జన్మంతా రాజకీయాలకు దూరంగా..

## సినిమాలకు అతి దగ్గరగా ఉంటా : చిరంజీవి



'ఈ జన్మంతా రాజకీయాలకు దూరంగా.. సినిమాలకు అతి దగ్గరగా ఉంటా'నని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం.. ఆయన కుమారుడు రాజా గౌతమ్ కలిసి తాత-మనవళ్లుగా నటించిన చిత్రం 'బ్రహ్మా ఆనందం'. ప్రియ వడ్లమాని, ఐశ్వర్య హౌలక్కల్, వెన్నెల కిశోర్ తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. ఉమేష్ కుమార్, సావిత్ర సమర్పణలో ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకత్వంలో రాహుల్ యాదవ్ నక్కా నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్ లో జరిగిన 'బ్రహ్మా ఆనందం' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కు ముఖ్య అతిథిగా చిరంజీవి హాజరయ్యారు. చిరంజీవి మాట్లాడుతూ %ా% "ఈ సినిమా ఫిబ్రవరి 14న విడుదలై, అత్యద్భుతంగా ఆడుతుంది. నీకు (బ్రహ్మానందం) పుత్రోత్సాహం కలుగుతుంది. నువ్వు చక్కగా గర్విస్తావు. నేను ఏ విధంగా పుత్రోత్సాహాన్ని అనుభవిస్తున్నానో, అలానే నువ్వూ అనుభవించాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. ఆ తరువాత తన తాతయ్య, తండ్రి గురించి చిరంజీవి మాట్లాడుతూ %ా% "మా తాతయ్య పేరు రాధాకృష్ణ నాయుడు. ఆయన చాలా దానధర్మాలు చేసేవారు. ఆ మంచి బుద్ధి నాకు కొంచెం వచ్చింది. ఇక రామ్ చరణ్ తాతయ్య అంటే మా నాన్న విషయానికొస్తే చాలా అందగాడు. ఆయన గ్లామర్ మాకెవ్వరికీ రాలేదు. ఆయన మా హీరో. అలాగే క్లీంకార తాతయ్య (చిరంజీవి) గురించి చెప్పాలంటే.. ఇంట్లో ఉన్నప్పుడు నాకు మనవరాళ్లతో ఉన్నట్లు ఉండదు. ఏదో లేడీస్ హాస్టల్ వార్డెన్‌లా ఉంటుంది. చుట్టూ ఆడపిల్లలే. అందుకే అబ్బాయిని కనాలని చరణ్‌ను అడుగుతుంటాను. మన వారసత్వం కొనసాగాలని అంటుంటా" అని చిరంజీవి చెప్పారు.ఈ ఈవెంట్లో బ్రహ్మానందం కూడా తన తల్లిదండ్రుల గురించి చెప్పారు. "మా అమ్మానాన్నల గురించి చెప్పడం అంటే దేవుడి గురించి చెప్పడమే. నా తల్లిదండ్రులు చాలా గొప్పవారు. ఒకవైపు పేదరికం.. మరోవైపు పెద్దరికాన్ని పంచుకొని జీవించారు. వాళ్లు నా తల్లిదండ్రులని చెప్పడానికి చాలా గర్వపడుతుంటా. మా నాన్న నాకు ఒక మాట చెబుతుండేవారు.. 'ఒక మనిషి 18 రోజులు భోజనం చేయకపోతే చనిపోతాడు. 17 రోజుల వరకు ఎవరి దగ్గర చేయి చాచొద్దు. 18వ రోజు తప్పదు అనుకుంటే ఎవరినైనా సాయం అడుగు' అని చెప్పేవారు. నేను ఇప్పటికీ అదే అనుసరిస్తాను. నా జీవితంలో అప్పు ఎరుగను" అని తెలిపారు. చిరంజీవి మాట్లాడుతూ %ొ% " సినిమాల్లో ఉండగా నేను ఎంతో ఉత్సాహంగా ఉండేవాడిని. పొలిటికల్ సైడ్ వెళ్లినప్పుడు కాస్త ఒత్తిడిగా ఉండేది. అన్నవాడిని, అననివాడిని కూడా ఏదో అనాలని తిట్లు రాసుకోవాల్సి వచ్చేది. ఒత్తిడిగా ఫీలయ్యేవాడిని. ఎందుకు స్పందించడం లేదని మా ఆవిడ నన్ను అడిగింది. నాలో హాస్య గ్రంథులు అయిపోయాయేమో అనుకున్నాను. 'ఖైదీ నెంబరు 150' తర్వాత మళ్లీ నవ్వడం ప్రారంభించాను. ఇక ఈ జన్మంతా రాజకీయాలకు దూరంగా ఉంటూ సినిమాలకు అతి దగ్గరగా ఉంటాను. చాలామందికి చాలా డౌట్స్ వస్తున్నాయి. పెద్ద పెద్ద వాళ్లందరికీ దగ్గరవుతున్నాడు, వాళ్లందరినీ దగ్గరకు చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఏమైనా అటు (రాజకీయాలు) వెళ్తాడా అని. కాదు..మరో రకంగా సేవలు అందివ్వడం కోసమే తప్ప పొలిటికల్‌గా వెళ్లడం అనేది లేదు. " అని స్పష్టతనిచ్చారు.

# 'దీన్ని మన దినచర్యలో భాగం చేద్దాం.. మన పిల్లల్ని': అగ్రతార సమంత



ఏ మాయ చేశావే సినిమాతో సినీ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీఫుల్ హీరోయిన్ సమంత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. మొదటి సినిమాతోనే స్టార్ గుర్తింపు సంపాదించుకున్న ఈ హీరోయిన్ తర్వాత పెద్ద పెద్ద హీరోల సినిమాల్లోనే అవకాశాలు సంపాదించుకుంది. జూనియర్ ఎన్టీఆర్ సరసన బృందావనం, టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో సూపర్ స్టార్ మహేష్ బాబు కు జంటగా దూకుడు, నేచురల్ స్టార్ నాని తో ఈగ వంటి సినిమాల్లో నటించింది ప్రేక్షకుల్ని మెప్పించింది.వీటితో పాటుగా ఈ ముద్దుగుమ్మ ఎటో వెళ్ళిపోయింది మనసు, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, ఎటో వెళ్ళిపోయింది మనసు, జబర్దస్త్, అత్తారింటికి దారేది, సమ్‌థింగ్ సమ్‌థింగ్, రామయ్యా వస్తావయ్యా, మనం, రభస, అఆ,, 24, మహానటి, యూ టర్న్, సీమరాజా, ఓ బేబీ, జాను, యశోద, ఖుషి, ఆటోనగర్ సూర్య, కాతువాకుల రెండు కాదల్, శాకుంతలం వంటి సినిమాల్లో నటించి జనాల మన్ననలు పొందింది. ఓ వైపు సినిమాల్లో నటిస్తూ మరోవైపు వెబ్ సిరీస్‌లతో కూడా దూసుకుపోతుంది ఈ నటి. కొంతకాలం ఈ బ్యూటీ సినిమాలకు బ్రేక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఖుషి సినిమా అనంతరం సంవత్సరం పాటు సినిమాలకు దూరంగా ఉంది. మయోసైటిస్ అనే వ్యాధితో చాలా రోజులు సఫర్ అయింది. ప్రస్తుతం ఆ వ్యాధి నుంచి కోలుకుని.. మళ్లీ సినిమాల బాట పట్టింది. ప్రస్తుతం మరో కొత్త వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇకపోతే సామ్ సోషల్ మీడియాలో తరచూ ఏదోక పోస్ట్ పెడుతుంటుందన్న విషయం తెలిసిందే.తాజాగా ఈ బ్యూటీ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. "ప్రతిరోజూ మైండ్‌ఫుల్‌నెస్ సాధన చేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఈ బ్యూటీ పోస్ట్‌లో రాసుకొచ్చింది. ప్రీస్కూలర్‌లతో ఇది నేర్చుకోవడం, నిర్ణయం తీసుకోవడం, భావోద్వేగ మేధస్సు, ఆత్మవిశ్వాసం, ఇతరులతో అనుసంధానం చేయడంలో సహాయపడుతుందని సామ్ వెల్లడించింది. కాగా యోగా మన దినచర్యలో భాగం చేద్దామని.. మన పిల్లలు సంతోషంగా, విజయవంతమైన మానవులుగా మారడానికి సహాయం చేద్దామని సామ్ పోస్ట్‌లో తెలిపింది.

# అప్పుడు బతకాలనుకోలేదు.. అమ్మను పట్టుకుని ఏడ్చేశా : దీపికా పదుకొణె

చదువుకునే రోజుల్లో చాలా ఒత్తిడి ఉంటుందని దీపిక చెప్పారు. ఎన్నో భయాలు కూడా ఉంటాయని వివరించారు. ఆ భయాలన్నింటినీ అధిగమించి ముందుకు సాగాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు సమస్యలను లోలోపల అణచిపెట్టుకోకూడదని.. వాటిని బయటకు చెప్పాలని సూచించారు. సమస్యలను తల్లిదండ్రులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులతో పంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా తాను మానసిక ఆరోగ్యానికి గురైన రోజులను కూడా గుర్తు చేసుకున్నారు.'నేను స్కూల్ చదువుల నుంచి క్రీడల వైపుకు.. ఆ తర్వాత మోడలింగ్.. చివరికి సినిమాలవైపు.. ఇలా నా జీవితంలో ఎన్నో మార్పులను చూశాను. అప్పుడు నన్ను నేను మోటివేట్ చేసుకుంటూ ముందుకెళ్లా. 2014 వరకు అంతా బాగానే ఉంది. కానీ, ఆ తర్వాత ఒక్కసారిగా కుప్పకూలిపోయా. నేను డిప్రెషన్‌తో బాధపడుతున్నట్లు అర్థమైంది. ఇది కంటికి కనిపించదు. కానీ మనిషిని తీవ్రంగా దెబ్బతీస్తుంది. నేను ముంబయిలో ఒంటరిగా ఉండటం వల్ల ఈ సమస్యను చాలాకాలం పాటు ఎవరితోనూ పంచుకోలేదు. ఓ సారి మా అమ్మ నన్ను చూసేందుకు ముంబైకి వచ్చింది. తిరిగి బెంగళూరు వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయా. ఆ రోజు తొలిసారి నా బాధను అమ్మతో చెప్పుకున్నా. 'నేను నిస్సహాయ స్థితిలో ఉన్నా. నాకు జీవితంపై ఆశ లేదు. బతకాలని లేదు' అంటూ ఆమెను పట్టుకుని బాగా ఏడ్చేశా. అప్పుడు ఆమె నాకు ఓ సలహా ఇచ్చింది. మానసిక వైద్య నిపుణుడి వద్దకు వెళ్లమని సూచించింది' అని దీపిక ఆ నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. మన దేశంలో మానసిక ఆరోగ్యం ప్రతికూల అంశాన్నే కలిగి ఉంటుందని దీపిక అన్నారు. 'ఎన్నో సమస్యలతో పోరాడుతున్న వారు మన చుట్టూనే ఉంటారు. కానీ, ఆ విషయం మనకు తెలియదు. ఎందుంటే వాళ్లు బయటకు సంతోషంగా, సాధారణంగా కనిపిస్తారు. దాని గురించి ఎవరూ బయటకు మాట్లాడరు. నేను నా సమస్యను బయటకు చెప్పిన వెంటనే మనసు చాలా తేలికగా అనిపించింది. ఆందోళన, ఒత్తిడి, నిరాశ అనేవి ప్రతి ఒక్కరూ ఏదో ఒక దశలో ఎదుర్కొనేవే. ఇవి మనిషిని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. అందుకే వాటి గురించి భయపడొద్దు. పంచుకుంటేనే మనలోని భారం దిగిపోతుంది. సమస్యను అణచిపెట్టుకొని బాధపడొద్దు. ధైర్యంగా బయటకు చెప్పాలి' అని దీపిక విద్యార్థులకు సూచించారు

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.